Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

http://Epepar.telanganaveena.com | శనివారం మే 24 2025 | సంపుటి:2 సంచి 235 | హైదరాబాద్ | పేజీలు:8 | రూ.3/-




## ఏనుగులా కాళేశ్వరం ప్రాజెక్ట్

### పునాదులు లేకుండా కట్టిన ఏకైక నిర్మాణం



- కమిషన్ నోటీసులు ఇస్తే విపరీత వ్యాఖ్యలా
- తప్పు చేయకుంటే విచారణ రావాలి
- బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్

**తెలంగాణవీణ హైదరాబాద్,**
కాళేశ్వరంలో అక్రమాలు తేల్చేందుకే దేశంలోనే పేరు మోసిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఘోష్ ఆధ్వర్యంలో కమిషన్ వేశామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. తప్పు చేయకుంటే నోటీసులు ఇచ్చినప్పుడు హాజరు కాకుండా అనవసర వాదనలు ఎందుకని అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్కతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏ తప్పూ చేయకుంటే నోటీసు ఇవ్వగానే అంత ఉలుకు ఎందుకని

-మిగతా 2 లో



## కవిత లేఖపై స్పందించాల్సిన అవసరం లేదు

- డాడీ..డాటర్ వ్యవహారంతో మాకేం పని
- కుటుంబ పార్టీలతో దేశానికి నష్టం: కిషన్ రెడ్డి

**హైదరాబాద్,**
కెసిఆర్‌కు ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ పూర్తి అంతర్గత విషయం అని.. దానికి అంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఓ మునిగిపోతున్న నావ అని అన్న ఆయన.. అలాంటి పార్టీలో ఇలాంటి ఘటనలు జరగడం మామూలే అని పేర్కొన్నారు. డాడీ-డాటర్ ఉత్తరం ఓ డ్రామా అని ఎద్దేవా చేశారు. కవిత ఎందుకు ఉత్తరం రాశారు తనకు తెలియదని.. కానీ, కెసిఆర్, కవితల

-మిగతా 2 లో



## ఉగ్రవాదుల తరహాలో పాక్ భారత్‌కు హెచ్చరికలు

- మరోమారు నోరు పారేసుకున్న పాక్ సైన్యం
- సింధూ నీటిని ఆపేస్తే.. ఊపిరి నిలిపేస్తామంటూ ప్రేలాపనలు
- పాక్ ఆర్మీ ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ తాజా వ్యాఖ్యలు

**తెలంగాణవీణ ఇస్లామాబాద్,**
భారత్‌ను ఉగ్రవాదులు ఎలా రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారో.. అదే తరహాలో పాక్ మిలటరీ అధికారులు సైతం వ్యాఖ్యలు చేస్తున్నారు. ఉగ్రవాదుల భాషనే అక్కడి సైనికాధికారులు ఉపయోగిస్తున్నారు. తాజాగా పాకిస్థాన్ మిలటరీ ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్

-మిగతా 2 లో



## ఆపరేషన్ సిందూర్‌తో గట్టి జవాబిచ్చాం

- ప్రపంచానికి మన సత్తాను చాటగలిగాం
- ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తి లేదు
- ఢిల్లీలో బిఎస్ఎఫ్ కార్యక్రమంలో అమిత్ షా

**తెలంగాణవీణ న్యూఢిల్లీ**
ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు బుద్ది చెప్పడమే గాకుండా, భారత సైనిక శక్తి పాటవాన్నిప్రపంచానికి తెలియ చేశామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు దేశ రాజధానిలో జరిగిన 22వ బీఎస్ఎఫ్ పదవి పురస్కార కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్'ను ప్రశంసించారు. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, బీఎస్ఎఫ్, ఇంటెలిజెన్స్

-మిగతా 2 లో

## మోడీని 50 సార్లైనా కలుస్తాం






- రాష్ట్రభివృద్ది కోసం ప్రధానిని కలుస్తూనే ఉంటా
- కేసీఆర్ తన 40 ఏళ్ల అనుభవాన్ని అభివృద్ధికి కేటాయించాలి
- నిమ్జ్ భూ బాధితులకు న్యాయం చేస్తాం
- వారికి పరిహారం న్యాయం చేసే బాధ్యత జగ్గారెడ్డిదే
- జహీరాబాద్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి

**తెలంగాణవీణ సంగారెడ్డి,**
ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఎన్నిసార్లయినా ప్రధాని మోదీని కలుస్తామని.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు.

-మిగతా 2 లో






## ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా సోలార్ ఏర్పాటు

- క్లీన్ ఎనర్జీకి సహకరించాలని కేంద్రమంత్రికి వినతి
- కేంద్రమంత్రి జోషితో చర్చించిన చంద్రబాబు
- ట్విట్టర్ ద్వారా వివరాలు వెల్లడించిన సీఎం

**తెలంగాణవీణ న్యూఢిల్లీ,**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. కేంద్రమంత్రులతో సీఎం వరుసగా భేటీలు అవుతున్నారు. శుక్రవారం ఉదయం న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషితో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సమావేశంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం స్పందించారు. న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషీతో సమావేశం సంతృప్తిని ఇచ్చిందన్నారు. పీఎం సూర్యఘర్ ముక్తి బిజిలి యోజన రూఫ్ టాప్ సోలార్ కెపాసిటీ– అలోకేషన్ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు అనుమతి ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. 20 లక్షల ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా సోలార్ ఏర్పాటు లక్ష్యాన్ని

-మిగతా 2 లో



## తెలంగాణలో కరోనా కలకలం

- మళ్లీ జడలు విప్పుతున్న కరోనా
- ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కేసుల నమోదు
- అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక

**తెలంగాణవీణ విజయవాడ/హైదరాబాద్,**
యావత్ ప్రపంచాన్నీ వైరస్‌తో వణికించిన కరోనా మహమ్మారి మళ్లీ జడలు విప్పుతోన్న సూచనలు కనిపిస్తున్నాయి. దేశంలో గత నాలుగు రోజులుగా అక్కడక్కడా కరోనా మాట వినిపిస్తున్న

-మిగతా 2 లో

## మిస్ వరల్డ్ పోటీల్లో హెడ్ టు హెడ్ ఛాలెంజ్

### సామాజిక సమస్యలపై స్పందించిన అందాల భామలు




**తెలంగాణవీణ హైదరాబాద్,**
72వ మిస్ వరల్డ్ పోటీల్లో కీలక భాగమైన హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ఫైనల్ హైదరాబాద్‌లోని హోటల్ ట్రైడెంట్‌లో అట్టహాసంగా జరిగింది. ఆఫ్రికా, ఆసియా, ఓషియానియా, అమెరికా, కరేబియన్ నుంచి ఐదుగురు చొప్పున మొత్తం ఇరవై మంది అందగత్తెలు సామాజిక సమస్యలపై తమదైన శైలిలో స్పందించారు. తమ వాక్చాతుర్యంతో అందరినీ ఆకట్టు-కున్నారు. ఇక,

-మిగతా 2 లో

## యధావిధిగా డిఎస్సీ, టెట్ పరీక్షలు

### షెడ్యూల్ వాయిదాను తిరస్కరించిన సుప్రీం



**తెలంగాణవీణ న్యూఢిల్లీ,**
ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ, టెట్‌కు లైన్ క్లియర్ అయింది. ఇప్పటికే విడుదలైన డీఎస్సీ షెడ్యూల్ యథావిధిగా కొనసాగుతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. టెట్, డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ వాయిదా వేయాలని కోరుతూ ఆరుగురు అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అభ్యర్థులు లేవనెత్తిన అంశాల్లో సరైన కారణాలు లేవని అభిప్రాయపడిన ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది. ఏవైనా సమస్యలు ఉంటే హైకోర్టులోనే పిటిషన్ దాఖలు చేయాలని జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం సూచించింది. టెట్, డీఎస్సీ షెడ్యూల్

-మిగతా 2 లో

# మోడీని 50 సార్లైనా కలుస్తాం

(మొదటి పేజి తరువాయి)

ఆపై కేంద్రీయ విద్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందన్నారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచామని.. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని... నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మెదక్ జిల్లా పేరు చెబితేనే ఇందిరమ్మ గుర్తొస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. మెదక్ ప్రజలను కాంగ్రెస్ ఎల్లప్పుడూ గుర్తుపెట్టు కుంటుందన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేశామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పులబాధ నుంచి తప్పించామని.. రైతు భరోసా పథకం అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నారని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేసేందుకు కంకణం కట్టు-కున్నామని స్పష్టం చేశారు. ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడితే కుటుంబాలు బాగుపడతాయని తెలిపారు. ఐదేళ్లలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. మీరు అండగా ఉండండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని సిఎం రేవంత్ వెల్లడించారు. గత ప్రభుత్వ నేత అలిగి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ విమర్శించారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామని అన్నారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రావాలని... సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్ష రాజకీయ నాయకులు అసెంబ్లీకి రావాలని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మీ 40 ఏళ్ల రాజకీయ అనుభవాన్ని మాకు చెప్పండని కోరారు. పదవి ఉంటేనే వస్తా అంటే ఎలా? అని ప్రశ్నించారు. మేము పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నామని.. ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాన పోరాడాలని హితవు పలికారు. ఏ రోజు తాను సీఎంగా అహంకారానికి పోలేదని చెప్పారు. మీరు అండగా ఉంటే అద్భుతాలు చేస్తామని.. ప్రపంచంలో తెలంగాణని గొప్ప రాష్ట్రంగా తీర్చుదిద్దుతామని తెలిపారు. రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి కలిగించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసాని 12 వేలకు పెంచి సహాయం అందిస్తున్నామని చెప్పారు. భూమి లేని రైతులకు కూడా సహాయం అందిస్తున్నామని తెలిపారు.. వరి వేసుకుంటే ఉరే అని ఆనాటి సీఎం అన్నారని.. కానీ నేడు వరి పంటకు బోనస్ ఇస్తున్నామన్నారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకం కోసం 5500 కోట్లు-కేటాయించామని.. కోటి మంది మహిళలను కొటేశ్వరులు చేయాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ కి వచ్చిన వారు మన ఆడబిడ్డలు చేసిన వస్తువులను చూశారన్నారు.. మహిళలే బస్సులు కొని ఆర్టీసీకి కిరాయి ఇచ్చేలా చర్యలు తీసుకున్నట్లు- వివరించారు. ఇందిరమ్మని ఆదర్శంగా తీసుకుని సోనియమ్మ స్ఫూర్తితో ఆడబిడ్డలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని భరోసా ఇచ్చారు.తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న యువతకు గత పదేళ్లుగా ఉద్యోగాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తాను ముందున్న అన్న వ్యక్తి ఇంట్లో మాత్రం అందరికి ఉద్యోగాలు వచ్చాయని విమర్శించారు.. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కోసం చర్యలు తీసుకుంటు-న్నామని.. మీ అందరూ అండగా ఉంటే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని చెప్పారు.అలాగే సీఎం రేవంత్‌రెడ్డి జగ్గారెడ్డి గురించి మాట్లాడారు. జగ్గారెడ్డి భూములు కోల్పోతున్న వారికి న్యాయం చేస్తారు. వారికి ఇళ్ల పట్టాలు అందించే బాధ్యత జగ్గారెడ్డికి అప్పజెబుతున్నా. వారికి మంచి భోజనం పెట్టించి జగ్గారెడ్డి పట్టాలు ఇస్తారు. జహీరాబాద్ అభివృద్ధి కోసం ప్రత్యేక సమీక్ష చేసి నిధులు మంజూరు చేస్తాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు...ఆ తర్వాత అభివృద్ధి మన అజెండా. సంజీవ రెడ్డి, సురేష్ షెట్కార్ నారాయణఖేడ్ కి రెండు కళ్ళలాంటి వారు. పటాన్ చెరు మినీ ఇండియా ప్రాంతం. ఇఐఊర, ఇఊర, కఒః, ఇక్రిశాట్ ఇవన్నీ కాంగ్రెస్ హయాంలో వచ్చినవే.. సింగూరు నుంచి మంజీరా జలాలు హైదరాబాద్ దాహార్తిని తీరుస్తున్నాయి. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్ గా మారుస్తాంఅని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

# ఏనుగులా కాళేశ్వరం ప్రాజెక్ట్

(మొదటి పేజి తరువాయి)

ప్రశ్నించారు. నోటీసు ఇవ్వగానే కమిషన్‌ను తప్పుబడుతూ మాట్లాడటం విచారకరమన్న ఉత్తమ్.. ఇందిరగాంధీ లాంటి వాళ్లే కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారని గుర్తు చేశారు. నోటీసులు ఇచ్చాక జ్యుడీషియల్ కమిషన్‌నే కించపరిచేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. చట్టపరమైన చర్యలు తీసుకునేందుకే జ్యుడీషియల్ కమిషన్ వేశామన్నారు. బాంబులు వేశారని చెబుతున్నారు.. అప్పుడు మీరే ప్రభుత్వంలో ఉన్నారు. మేడిగడ్డపై బాంబులు వేస్తే అప్పుడు ఎఫ్ఐఆర్‌లో ఎందుకు పేర్కొనలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తెల్ల ఏనుగుతో పోల్చుతూ కాగ్ నివేదికలో పేర్కొంది. భారాస నేతలు జేబులు నింపుకొనేందుకు మేడిగడ్డ ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. డీపీఆర్‌లో పేర్కొన్న ప్రదేశం కాకుండా మరోచోట ప్రాజెక్టు కట్టారు. నాలుగు రెట్లు- వ్యయం పెరిగిన ప్రాజెక్టుతో అదనపు ఆయకట్టు- నామమాత్రంగా పెరిగింది. కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. కాళేశ్వరం తెల్ల ఏనుగుగా మారబోతోందని కేంద్ర సంస్థలు చెప్పాయి. భారాస ఎంపీల మద్దతుతోనే ఎన్డీఎస్ఏ చట్టం వచ్చింది. కాళేశ్వరం డీపీఆర్, రీడిజైన్, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ఎన్డీఎస్ఏ చెప్పింది. ప్రాజెక్టును పునఃవినియోగంలోకి తేవడంపై మేం చాలా అధ్యయనం చేస్తున్నాం. ప్రాజెక్టు పునాదుల్లోనే ఎన్నో లోపాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కూలిపోయిన ప్రాజెక్టును అద్భుతమని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. జ్యుడీషియల్ కమిషన్ ముందు హాజరై వాళ్ల వాదన ఏంటో వినిపించాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

# ఉగ్రవాదుల తరహాలో పాక్ భారత్‌కు హెచ్చరికలు

(మొదటి పేజి తరువాయి)

అహ్మద్ షరీఫ్ చౌదరి అదే రీతిలో వ్యవహరించారు. భారత్‌పై ఆగ్రహాన్ని ఆయన తన మాటల్లో వ్యక్తపరిచారు. గురువారం పాకిస్థాన్‌లోని ఒక యూనివర్సిటీలో అహ్మద్ షరీఫ్ చౌదరి ప్రసంగిస్తూ.. మీరు మా నీటిని నిలిపి వేస్తే.. మేము మీ ఊపిరిని ఆపేస్తామంటూ భారత్‌కు వ్యతిరేకంగా కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలు దాదాపుగా లష్కరే తోయిబా చీఫ్ హఫీజ్ సయీద్ చేసిన వ్యాఖ్యలను పోలి ఉన్నాయి. పాక్ మిలటరీ ప్రతినిధి చేసిన ఈ వ్యాఖ్యలు భారత్‌ను బెదిరించినట్లుగా ఉందనే ఓ చర్చ సైతం సాగుతోంది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ తీసుకున్న అతిపెద్ద నిర్ణయాల్లో సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం ఒకటి. ఈ నిర్ణయం తీసుకున్న అనంతరం ఇదే రీతిలో దాదాపుగా ఇదే తరహాలో లష్కరే తోయిబా చీఫ్ స్పందించిన విషయం విదితమే. పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన సరిగ్గా నెల రోజులకే పాకిస్థాన్ మిలటరీ ప్రతినిధి అహ్మద్ షరీఫ్ చౌదరి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మరోవైపు ఆయన చేసిన ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో దాయాదితో చేసుకున్న సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయాలని న్యూదిల్లీ నిర్ణయించుకున్న విషయం తెలిసిందే. దీనిపై పాక్ నేతలు స్పందిస్తూ పలుమార్లు భారత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. తాజాగా పాకిస్థాన్ సైనిక ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి మాట్లాడుతూ భారత్‌పై ప్రేలాపనలు పేలారు. పాక్‌లోని ఓ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అహ్మద్ షరీఫ్ ప్రసంగిస్తూ..'భారత్ మాకు వచ్చే నీటిని అడ్డుకుంటే అక్కడి ప్రజల ఊపిరి ఆపేస్తాం. సింధూ నదిలో జలాలకు బదులుగా వారి రక్తం పారుతుంది' అని అన్నారు. ఆయన వ్యాఖ్యలను అఫ్ఘాన్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు మరియం సోలైమాంఖిల్ తీవ్రంగా ఖండించారు. దేశానికి చెందిన ఓ సైనికాధికారి ఇలా మాట్లాడటం సరైన చర్య కాదని అన్నారు. లష్కరే తయ్యిబా చీఫ్ హఫీజ్ సయీద్ సింధూ నది గురించి మాట్లాడుతూ ఇలాంటి వ్యాఖ్యలే చేశారని అన్నారు. 'కశ్మీర్‌లో డ్యాం నిర్మించడం ద్వారా పాక్‌కు నీళ్లు ఆపేస్తామని మీరంటున్నారు. పాక్‌ను నాశనం చేయాలని, చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవా ప్రణాళికలను విఫలం చేయాలని కోరుకుంటున్నారు. కానీ మీరు నీళ్లు ఆపేస్తే.. నదుల్లో మళ్లీ రక్తం పారుతుంది' అని అతడు అన్నాడని గుర్తు చేశారు. పాక్ అధికారులు అక్కడి ఉగ్రవాదుల స్క్రిప్ట్‌ను చదువుతున్నట్లు ఉందని పేర్కొన్నారు. 1960ల్లో భారత్, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే.

# తెలంగాణలో కరోనా కలకలం

(మొదటి పేజి తరువాయి)

సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయి. అయితే, తాజాగా తెలంగాణలో కరోనా కేసు నమోదు నమోదైంది. హైదరాబాద్ కూకట్‌పల్లిలో ఒక డాక్టర్‌కు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపోతే కడపలో కరోనా పాజిటివ్ కేసు నమోదు అయ్యింది. నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన 75 ఏళ్ల మహిళ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం కడప రిమ్స్‌లో చేరింది. వృద్ధురాలికి తీవ్ర జ్వరం ఉండటంతో అనుమానించిన వైద్యులు గత రాత్రి కరోనా పరీక్షలు చేశారు. ఈ నేపథ్యంలో ఆమెకు కరోనా సోకినట్లు- రిమ్స్ వైద్యులు తేల్చారు. వృద్ధురాలికి వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. ఇక కడప జిల్లాలో మరోసారి మొదటిగా ఒక కరోనా కేసు వెలుగులోకి రావడంతో జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక నిన్న విశాఖలో ఓ మహిళకు కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఏపీలో ఇప్పటి వరకు రెండు కరోనా కేసులు నమోదు అయ్యాయి. విశాఖలో వివాహితకు కరోనా పాజిటివ్ అని తేలింది. మద్దెలపాలెంలోని పిఠాపురం కాలనీకి చెందిన 28 ఏళ్ల మహిళకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వివాహిత చలి జ్వరం, తీవ్రమైన దగ్గుతో ఓ ప్రైవేటు-ఆస్పత్రిలో చేరగా.. వైద్య పరీక్షల్లో కోవిడ్ 19గా నిర్ధారణ అయ్యింది. దీంతో ఆరోగ్య శాఖ అధికారులు కేజీహెచ్‌లో మరోసారి శాంపిల్‌ను పరీక్షించగా అది కూడా పాజిటివ్ గానే నిర్ధారణ అయ్యింది. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండగా వైద్యులు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేయగా హోం ఐసోలేషన్‌లో ఉంచారు. ఆ వెంటనే ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మద్దెలపాలెంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. వివాహిత కుటుంబ సభ్యులందరికీ కరోనా పరీక్షలు నిర్వహించేందుకు నమూనాలు సేకరించి కేజీహెచ్‌కు పంపించారు. వారందరూ కూడా హోం ఐసోలేషన్‌లో ఉండాలని వైద్యులు సూచించారు. కాగా.. ఇప్పటికే ఏపీ వైద్య ఆరోగ్య శాఖ కరోనాకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన ఆదేశాలిచ్చింది. గ్రూప్‌గా ఉన్న చోట తిరగవద్దు అంటూ పలు ఆదేశాలను ఈనెల 21నే వైద్య ఆరోగ్య శాఖ ఇచ్చింది.ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మాస్కులు కచ్చితంగా వాడాలని పేర్కొంది. అలాగే చలి జ్వరం , దగ్గు, అలసట, గొంతునొప్పి, రుచి-వాసన కోల్పోవడం, తలనొప్పి, కండరాల నొప్పులు, బాడీ పెయిన్స్, ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, వికారం, వాంతులు, విరోచనాలు ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. రైల్వేస్టేషన్లు , బస్టాండ్లు విమానాశ్రయాలు వంటి వాటిలో కోవిడ్ నిబంధనలు పాటించాలని ఏపీ ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది.

# ఆపరేషన్ సిందూర్‌తో గట్టి జవాబిచ్చాం

(మొదటి పేజి తరువాయి)

ఏజెన్సీలు అద్భుతంగా పనిచేశాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆపరేషన్ విజయవంతమైందన్నారు. గతంలో పాకిస్థాన్ ఆధ్వర్యంలో జరిగిన దాడులకు ఆయా ప్రభుత్వాలు తగిన సమాధానం ఇవ్వలేదని అమిత్ షా విమర్శించారు. కానీ 2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పరిస్థితి మారిందన్నారు. ఉగ్రవాద దాడులకు గట్టి సమాధానం ఇవ్వడమే కాదు, భారత్ అంటే ప్రపంచానికి తెలిసేలా చేశామన్నారు. 2014లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఉరీలో జరిగిన దాడి దేశాన్ని కలచివేసింది. ఈ దాడిలో భారత సైనికులను ఉగ్రవాదులు దారుణంగా హతమార్చారు. దీనికి సమాధానంగా భారత సైన్యం మొదటిసారిగా శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లి సర్జికల్ స్ట్రయిక్ నిర్వహించింది. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేసింది. ఈ సర్జికల్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా భారత సైన్యం శక్తిని చాటిచెప్పింది. ఉరీ దాడి తర్వాత, 2019లో పుల్వామాలో మరో దాడి జరిగింది. ఈ దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సమాధానంగా భారత వైమానిక దళం ఎయిర్ స్ట్రయిక్ నిర్వహించి, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్ ద్వారా భారత్.. సాయుధ బలగాల సామర్థ్యాన్ని మరోసారి నిరూపించిందన్నారు. పహల్గామ్ దాడి తరవాత తగిన గుణపాఠం చెబుతామని ప్రదాని బీహార్‌లో ప్రకటించారని, అందుకు అనుగుణంగానే ఉగ్ర శిబిరాలపై దాడి చేశామని అన్నారు. కానీ పాక్ మాత్రం జనావాసాలు, విమాన స్థావరాలపై దాడులకు తెగించిందని అన్నారు. వాటిని మన రక్షణ దళాలలు సమర్థంగా తిప్పికొట్టడమే గాకుండా పాక్ కోలుకోలేని విధంగా జవాబిచ్చామని అమిత్ షా అన్నారు.

# కవిత లేఖపై స్పందించాల్సిన అసవరం లేదు

(మొదటి పేజి తరువాయి)

మధ్య మాటలు లేవని ఉత్తరం ద్వారా తెలిసిందని పేర్కొన్నారు.

కుటుంబ పార్టీలు దేశానికి ప్రమాదకరమని అన్నారు. కెసిఆర్ సొంతపార్టీ ఎమ్మెల్యేలనే దగ్గరకు రానివ్వరని కిషన్ రెడ్డి తెలిపారు. 14 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న తనకే అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని పేర్కొన్నారు. కేంద్రమంత్రి అయ్యాక కూడా కెసిఆర్ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని మండిపడ్డారు. పార్టీ కేడర్‌ను కెసిఆర్ కలవట్లేదని స్వయంగా కవిత తనతో చెప్పిందని, బిఆర్ఎస్ పార్టీ డాడీ, డాటర్, సన్, సన్-ఇన్ లా.. పార్టీ అని విమర్శించారు.ఇకపోతే సైనికులను కించపరిచేలా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం సరికాదని, దేశం ప్రశాంతంగా ఉందంటే సైనికులే కారణమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..2018 ఎన్నికలప్పుడే బిఆర్ఎస్ పొత్తు అంటే వ్యతిరేకించామని, రాజకీయంగా మమ్మల్ని తిట్టండి, సైనికులను కాదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సర్జికల్ స్ట్రైక్ పై మాజీ సిఎం కెసిఆర్, కవిత ఆధారాలు అడిగారని అదే తరహాలో ఇప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాతున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వస్తే మేడిగడ్డపై సీబీఐ విచారణ చేయిస్తామని తమ మేనిఫెస్టోలో పెట్టామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు. బీటలు వారుతున్న పరిస్థితిలో కాంగ్రెస్ కు తెలివి వచ్చిందని.. సీబీఐ విచారణకు ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షుడుగా తాను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబ పార్టీలు ప్రజల కొంపలు ముంచుతాయన్నారు. ఆ ఉత్తరం ఓ డ్రామా.. డాడీ డాటర్‌ల మధ్య మాటలు లేవని ఇప్పుడే తెలిసిందన్నారు.

# మిస్ వరల్డ్ పోటీల్లో హెడ్ టు హెడ్ ఛాలెంజ్

(మొదటి పేజి తరువాయి)

ఈ పోటీ-ల్లో గెలిచిన వారిని కాంటినెంట్ టాప్ 10కి ఎంపిక చేశారు. బ్రెజిల్, సురినామ్, కేమెన్ ఐలాండ్స్, గయానా, ట్రినిడాడ్ , టొబాగో నుంచి వచ్చిన పోటీ-దారులకు.. 'హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత తెలంగాణలో మహిళల భద్రత, సాధికారతపై ప్రపంచానికి మీరు ఏ సందేశాన్ని ఇస్తారు..' అనే ప్రశ్న అడిగారు. ఇందుకు మిస్ గయానా సమాధానం ఇస్తూ.. 'మహిళలు ఎక్కడి-కై-నా వెళ్ళగలరు. భద్రత అనేది హక్కు. మహిళలు స్వేచ్ఛగా జీవించడానికి తెలంగాణ అనువైన ప్రదేశం' అని ప్రశంసించారు. కాంటినెంట్ తుది రౌండ్ విజేతగా నిలిచిన మిస్ ట్రినిడాడ్ ,టొబాగో మాట్లాడుతూ.. 'ప్రగతి, సాధికారత ఒకటే. ఈ రెండిటిపై తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటు-న్న చర్యలు అభినందనీయం. సగం జనాభా వెనుకబడి ఉంటే విజయం సాధించలేము. మరీ ముఖ్యంగా మహిళలను ముందుకు నడిపిస్తున్న తెలంగాణకు ధన్యవాదాలు' అని ఆమె అన్నారు. అందగత్తెలు మహిళా సాధికారత విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని ప్రశంసించారు.

# యధావిధిగా డిఎస్సీ, టెట్ పరీక్షలు

(మొదటి పేజి తరువాయి)

యథావిధిగా కొనసాగుతుందని ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఏప్రిల్ 20న నోటిఫికేషన్ జారీ చేసింది. జూన్ 6 నుంచి జులై 6 వరకు సీబీటీ- విధానంలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా సోలార్ ఏర్పాటు

(మొదటి పేజి తరువాయి)

సాధించేందుకు సహకరించాలని కోరామన్నారు. ప్రతి నియోజకవర్గంలో బీసీలకు పదివేల రూపాయల వరకూ సబ్సిడీతో సోలార్ రూఫ్ టాప్‌లో సోలార్ ప్యానల్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు- వెల్లడించామని చెప్పారు. కేంద్ర సహకారంతో విద్యుత్తు ధరలు తగ్గించడంతో పాటు- క్లీన్ ఎనర్జీకి తమ వంతు సహకారం అందిస్తామని వెల్లడించినట్లు- చంద్రబాబు ట్వీట్ చేశారు. కాగా.. ఉదయం కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిని సీఎం చంద్రబాబు కలిశారు. ఈ సందర్భంగా పీఎం సూర్య ఘర్ యోజన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు రూఫ్‌టాప్ సోలార్ కేటాయింపులు ఇవ్వాలని సీఎం కోరారు. హరిత ఇంధనాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద రూఫ్‌టాప్ సోలార్ సామర్థ్య కేటాయింపుల కోసం ఓ ప్రతిపాదనను సమర్పించారు. 2025 జనవరిలో ఏపీడిస్కంలు సమర్పించిన ప్రతిపాదనకు త్వరితగతిన ఆమోదం తెలపాలని కేంద్రాన్ని కోరారు. ఈ ప్రతిపాదన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు ఉచిత రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్‌లు లభిస్తాయని. అలాగే బీసీ గృహాలకు కిలోవాట్‌కు రూ.10,000 చొప్పున 2 కిలోవాట్ల వరకు అమర్చుకునేలా సబ్సిడీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. రాష్ట్ర క్లీన్ ఎనర్జీ పాలసీ 2024-29 లో భాగంగా అదనంగా 72.6 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని, ఇందులో 40 గిగావాట్ల సౌరశక్తిని లక్ష్యంగా పెట్టు-కుందని.. ఇది సామాన్యులకు కూడా సౌరశక్తిని అందుబాటు-లోకి తీసుకు వస్తుందన్నారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811



## పిల్లాడిని అడ్డు తొలగించుకునే కుట్ర
### బావిలో పడేసి చంపేసిన తల్లి రాక్షసి




**తెలంగాణవీణ సిద్దిపేట,**
అమ్మ ప్రేమను పంచాల్సిన ఓ తల్లి కన్న బిడ్డను హత్య చేసిన ఘటన కలకలం రేపింది. 80 రోజుల పసికందును బావిలో పడేసి చంపేసింది. ఈ ఘటన దుబ్బాక మండలం అప్పనపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. మృతదేహాన్ని పోలీసులు గురువారం వెలికి తీశారు. గుర్తు తెలియని వ్యక్తులు తన కొడుకును అపహరించారని ఆ తల్లి కథ అల్లింది. పోలీసులను సైతం తప్పుదోవ పట్టించింది. చివరికి పోలీసుల ఎదుట తానే హత్య చేసినట్లు- ఒప్పుకుంది. దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్ వివరాల ప్రకారం.. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామానికి చెందిన రామగళ్ళ శ్రీమాన్, నంగునూరు మండలం నర్మెట్టకు చెందిన కవితకు మూడేళ్ల కిందట ప్రేమ వివాహం జరిగింది. వీరు పుల్లూరులోనే నివాసం ఉంటున్నారు. శ్రీమాన్ ఇటీవల రెండు చోరీ కేసుల్లో జైలుకు వెళ్లి రావడంతో గ్రామంలో పరువు పోయిందని, అతని అమ్మమ్మ ఊరైన అప్పనపల్లిలో గత రెండు నెలల నుంచి ఉంటున్నారు. ఎంతో ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్త వేధింపులకు గురి చేస్తుండటంతో కవిత భర్తతో విడిపోవడానికి సిద్ధపడింది. ఈ క్రమంలో అడ్డుగా ఉన్న పసికందును బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తీసుకెళ్లి గ్రామశివారులో ఉన్న పాడుబడిన వ్యవసాయ బావిలో విసిరేసి వెళ్లిపోయింది. తన దగ్గర నుంచి ఇద్దరు ముసుగు వేసుకొని వచ్చిన దుండగులు బాబును ఎత్తుకెళ్లారని చెప్పి, అందరిని తప్పుదోవ పట్టిస్తూ కిడ్నాప్ జరిగినట్టుగా పోలీసులకు ఫిర్యాదు చేసింది. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. చివరికి తల్లే హత్య చేసినట్లు- గుర్తించారు.

## బెంగుళూరులోనూ కరోనా కలకలం



### తొమ్మిదేళ్ల చిన్నారికి కోవిడ్-19 పాజిటివ్ నిర్ధారణ

**తెలంగాణవీణ బెంగళూరు,**
కర్నాటక రాజధాని బెంగళూరులో ఓ తొమ్మిదేళ్ల చిన్నారికి కోవిడ్-19 పాజిటివ్ నిర్ధారణ అయిందని ఆరోగ్య శాఖ అధికారులు శుక్రవారం తెలిపారు. ఆ చిన్నారికి మే 22న ర్యాపిడ్ యాంటీజెన్ టెస్ట్(ఆర్ఎటి) చేయగా పాజిటివ్ అని తేలిందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి హర్ష్ గుప్తా వెల్లడించారు. 'రోగిని బెంగళూరులోని కలాసిపాల్యలోని వాణి విలాస్ హాస్పిటల్‌లో చేర్చాం. ప్రస్తుతం ఆ చిన్నారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఆయన పేర్కొన్నారు. బెంగళూరు రూరల్ జిల్లాలోని హోస్‌కోటెకు చెందింది ఆ చిన్నారి అని ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. కర్నాటకలో 16 కోవిడ్-19 యాక్టివ్ కేసులు ఉన్నట్లు కర్నాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండు రావు మే 21న ధృవీకరించారు. కాగా ఇండియాలో మే 19 నాటికి మొత్తం 257 కోవిడ్19 యాక్టివ్ కేసులు ఉన్నట్లు- తేలింది.


GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024


# వందేళ్లయినా కేసీఆర్ ఫ్యామిలీ అంతా ఒక్కటే

-లేఖను సృష్టించాల్సిన పని రేవంత్‌కు ఎందుకు?
-బీఆర్ఎస్ డ్రామాలో భాగమే కవిత లేఖ: కోమటిరెడ్డి



**తెలంగాణవీణ హైదరాబాద్**
ఆర్టిఫిషియల్ లేఖను కూడా ఎమ్మెల్సీ కవిత సరిగా రాయలేక పోయారని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి విమర్శించారు. లేఖకు, ఎమ్మెల్సీ కవితకు సంబంధమే లేదని కోమటిరెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు కలిసి కవిత పేరుతో లేఖ రాశారని అన్నారు. కోమటి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. లెటర్ ఆలోచన ఎలా వచ్చిందో, ఎక్కడ ప్లాన్ వేశారో తనకంతా తెలుసునని చెప్పారు. 20 లేదా 30 సీట్లలోనే బిఆర్ఎస్ పోటీ- చేస్తుందని, బిఆర్ఎస్ వచ్చే ఎన్నికల్లో బిజెపితో కలుస్తుందని జోస్యం చెప్పారు. వందేళ్లయినా కెసిఆర్ కుటుంబం కలిసే ఉంటుందని, కెసిఆర్ కుటుంబంలో కలహాలు అనేది పెద్ద డ్రామా అని ఎద్దేవా చేశారు. కవిత గురించి ఆలోచించే సమయం తనకే లేదని, ఇక మా సిఎం రేవంత్ రెడ్డికి ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. వరంగల్ లో కెసిఆర్ పెట్టిన సభ తాను ఒక్కడినే పెట్టగలనని కోమటి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భారాసకు భవిష్యత్తు లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత రాసినట్లు- బయటకు వచ్చిన లేఖపై ఆయన స్పందించారు. ఆ లేఖ.. ఓ జోక్ అని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడారు. మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ రాసే లేఖ ఓ పద్ధతిగా ఉందా? ఆ లేఖను సృష్టించాల్సిన అవసరం మాకేంటి? భారాసలో చీలిక ఏమీ లేదు.. ఇదంతా ఓ డ్రామా. దానిలో భాగమే ఈ లేఖ. తండ్రికి లేఖ రాయాల్సిన అవసరమేంటి? ఆమె నేరుగా చెప్పొచ్చు కదా! కల్వకుంట్ల కుటుంబంలో విభేదాలు వస్తాయంటే ఎవరైనా నమ్ముతారా? వారు గొడవపడరు.. ఒకవేళ అలా జరిగితే అది ఆస్తుల గురించే అవుతుందని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు.

## భార్యకు సాయంగా వచ్చిన బాలికపై లైంగిక దాడి..
### పోక్సో కేసులో నిందితుడి అరెస్టు

**తెలంగాణవీణ బంజారాహిల్స్,**



గర్భవతి అయిన భార్యకు సాయంగా ఉండేందుకు వచ్చిన బాలికపై కన్నేశాడో ప్రబుద్ధుడు. ప్రేమిస్తున్నానని ఆమెకు మాయమాటలు చెప్పి లోబరచుకున్నాడు. ఆమెపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడడమే కాకుండా.. ఇంటి నుంచి కూడా తీసుకెళ్లిపోయాడు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన బంజారాహిల్స్ పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ లంగర్‌హౌజ్ ప్రాంతానికి చెందిన కార్తీక్ (34) ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. అతని భార్య గర్భవతిగా ఉన్నప్పుడు సాయం చేసేందుకు బంజారాహిల్స్‌కు చెందిన దూరపు బంధువైన బాలిక (17) వచ్చింది. ఆ సమయంలో ప్రేమిస్తున్నానని మాయమాటలు చెప్పి బాలికను కార్తీక్ లోబరచుకున్నాడు. గత కొన్ని నెలలుగా బాలికపై పలుమార్లు లైంగికంగా దాడికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో రెండు నెలల క్రితం బంజారాహిల్స్‌లోని బాలిక నివాసం నుంచి ఆమెను తీసుకొని వెళ్లాడు. ఈ వ్యవహారంపై బాలిక తల్లి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని బంధువుల ఇంటికి బాలికను కార్తీక్ తీసుకెళ్లినట్లుగా బంజారాహిల్స్ పోలీసులు గుర్తించి హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. బాలిక ఇచ్చిన వాంగ్మూలం మేరకు కార్తీక్ మీద పోక్సో కింద కేసు నమోదు చేశారు. ఈ మేరకు నిందితుడిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు

## జూన్ 24 వరకు భారత విమానాలకు పాక్ గగనతలం మూసివేత



**తెలంగాణవీణ ఇస్లామాబాద్**
భారత విమానాలకు గగనతలం మూసివేతను జూన్ 24 వరకు పాకిస్థాన్ పొడిగించింది. పాకిస్థాన్ విమానాశ్రయాల అథారిటీ (పీఏఏ) ఈ మేరకు కొత్తగా నోటమ్ (ఎయిర్‌మెన్‌కు నోటీసు) జారీ చేసింది. 'పాకిస్థాన్ గగనతలం వినియోగించే భారత విమానాలపై నిషేధాన్ని 2025 జూన్ 24 ఉదయం 4:59 గంటల వరకు పొడిగించాం' అని ఒక ప్రకటనలో తెలిపింది. భారత్‌లో నమోదై నిర్వహిస్తున్న, లేదా లీజుకు తీసుకున్న అన్ని విమానాలు ఈ నిషేధానికి లోబడి ఉంటాయని పేర్కొంది. భారత విమానయాన సంస్థలు లేదా ఆపరేటర్లు నిర్వహించే ఏ విమానం కూడా పాకిస్థాన్ గగనతలాన్ని ఉపయోగించడానికి అనుమతించబోమని పీఏఏ తెలిపింది. భారత సైనిక విమానాలకు కూడా ఈ నిషేధం వర్తిస్తుందని పేర్కొంది.కాగా, ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించిన నేపథ్యంలో భారత్ తీసుకున్న చర్యల తర్వాత పాకిస్థాన్ గత నెలలో భారతదేశానికి తన గగనతలాన్ని నిషేధించింది. మే 23తో ఈ గడువు ముగియడంతో తాజాగా జూన్ 24 వరకు పొడిగించింది. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ (ఐసీఏవో) నిబంధనల ప్రకారం ఒకేసారి ఒక నెల రోజుల పాటు గగనతలం మూసివేతను పరిమితం చేయవచ్చు.

# బెట్టింగ్ యాప్‌లపై 'సుప్రీం'లో కేఏ పాల్ పిటిషన్.

### విచారణ సమయంలో సచిన్ పేరు ప్రస్తావన..!



**తెలంగాణవీణ న్యూఢిల్లీ,**
బెట్టింగ్ యాప్‌లను నిషేధించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ నేత కేఏ పాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ విషయంలో స్పందన చెప్పాలని కేంద్రానికి సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్ కారణంగా పిల్లలను కోల్పోయిన లక్షలాది మంది పిల్లల తరఫున కోర్టుకు వచ్చానని కేఏ పాల్ పేర్కొన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను నిషేధించాలని.. లేకపోతే నియంత్రించాలని కేఏ పాల్ పిటిషన్‌లో కోరారు. ఈ యాప్‌ల ద్వారా జూదాన్ని ప్రోత్సహిస్తున్నారని.. యువత జీవితాలు నాశనమవుతున్నాయని పేర్కొన్నారు.25 మందికి పైగా బాలీవుడ్, టాలీవుడ్ నటులతో పాటు ఇన్‌ఫ్లుయెన్సర్లు ఇందులో పాల్గొన్నారని.. ఎఫ్ఐఆర్‌లు దాఖలైనట్లుగా పేర్కొన్నారు. యువతను బెట్టింగ్ యాప్స్ తప్పుదారి పటిస్తున్నాయన్న ఆయన.. వారిని ఆర్థికంగా, మానసికంగా నాశనం చేస్తున్నాయన్నారు. యాప్స్‌ని ప్రమోట్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. యాప్స్ కారణంగా యువతలో ఆర్థిక సమస్యలు, మానసిక ఒత్తిడితో ఆత్మహత్యలు పెరిగాయని.. సమాజంలో జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం వారి జీవించే హక్కును కోల్పోతున్నారని.. తాను ఇక్కడికి (కోర్టుకు) లక్షలాది మంది పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రుల తరఫున ఉన్నానన్నారు. పొగాకు ఉత్పత్తుల తరహాలోనే బెట్టింగ్ గురించి ఎలాంటి హెచ్చరికలు, అవగాహన లేదన్నారు. అయితే, సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్స్‌కు ప్రచారం చేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేఏ పాల్ టీమిండియా దిగ్గజ క్రికెట్ సచిన్ టెండూల్కర్ పేరును ప్రస్తావించారు. 'క్రికెట్ దేవుడు ఆమోదిస్తే.. ప్రజలు ఇది సరైందేనని అనుకుంటారు' అని పేర్కొనగా.. జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ.. 'ఐపీఎల్ చూడడం పేరుతో బెట్టింగ్ జరుగుతోందని ఆయనకు తెలుసు.. అయితే కేంద్రం ఏం చేస్తుందో తాము అడుగుతాం' అని పేర్కొన్నారు. ఈ క్రమంలో కేంద్రానికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది. పిటిషన్ సాఫ్ట్‌కాపీని అటార్నీ జనరల్, సొలిసిటర్ జనరల్‌కు ఇవ్వాలని సూచించింది. అవసరమైతే రాష్ట్రాలకు కూడా తరువాత నోటీసులు జారీ చేయవచ్చని ధర్మాసనం పేర్కొంది.

## సంపాదకీయం

# చిన్న గల్లీలు... పెద్ద ప్రమాదాలు !

వేసవి అనగానే ఎక్కడో ఒకచోట పెద్ద అగ్నిప్రమాదం అన్నది చూస్తూనే ఉన్నాం. గత నాలుగైదేళ్ల అనుభవాలు చూస్తే, అగ్నిప్రమాదాలు జరగడం సర్వసాధారణంగా మారింది. అప్పటికప్పుడు సహాయక చర్యలు తీసుకోవడం మినహా పెద్దగా ముందస్తు చర్యలు శూన్యం. ఇకపోతే ప్రమాదాలు మానవ తప్పిదాలే అన్నది తెలుసుకోవాలి. ఇందులో ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టలేం. కాకపోతే ప్రమాదాలకు కారణాలను వెతికి నివారణ చర్యలు సూచించాల్సింది ప్రభుత్వమే. నిబంధనల ఉల్లంఘనలు, మౌలిక లోపాలు, భద్రత పట్ల నిర్లక్ష్యం వంటి పలు అంశాల పర్యవసానమే ప్రమాదాలకు కారణమని గుర్తించాలి. ఈ విపత్తుల విష వలయం నుండి బయటపడాలంటే, మన నగరాలు ఎందుకు అగ్నికి ఆహుతవుతున్నాయో సమగ్రంగా విశ్లేషించి, భవనాలను నిర్మించే, నియంత్రించే, నివసించే విధానంలో సమూల మార్పులు తీసుకురావాలి. అయితే ఎక్కువ ప్రమాదాలు చెత్తా చెదారం, పాతభవనాలు, గ్యాస్ పేలుళ్లు, ప్లాస్టిక్ సామాన్య గోడౌన్లలోనే జరుగుతున్నాయి. దీనికి కేవలం ప్రజల నిర్లక్ష్యంగానే చూడాలి. హైదరాబాద్ గుల్జార్ హౌజ్‌లో ఇటీవల సంభవించిన ఘోర అగ్ని ప్రమాదం, ఎనిమిది మంది చిన్నారులతో సహా పదిహేడు నిండు ప్రాణాలను బలిగొంది.ఇది కేవలం వారి తప్పిదమే కారణమని తెలుసుకోవాలి. ప్రమాదం జరిగినప్పుప్పుడు అగ్నిమాపక సిబ్బంది వెళ్లడానికి కూడా వీలులేని ఇరుకు మెట్లను చూడవచ్చు. వేగంగా విస్తరిస్తున్న పట్టణ ప్రాంతాలు అగ్ని ప్రమాదాలకు కేంద్రాలుగా ఎలా మారుతున్నాయో ఈ దుర్ఘటన మరోసారి స్పష్టం చేసింది. వ్యవస్థీకృత లోపాలు, మౌలిక సదుపాయాల కొరత, సమిష్టి బాధ్యతలో ఉన్న వైఫల్యాల కారణంగా పదే పదే ప్రమాదాలు సంభవిస్తున్నాయనడానికి ఇది నిదర్శనం. ఇలాంటి ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరిగినా, ఇందులో పొరపాట్లు కూడా ఇమిడి ఉన్నాయి. ప్రమాదం జరిగినప్పుడు వెళ్లడానికి వీలు లేనంత ఇరుకుగా మెట్ల మార్గాలు ఉంటున్నాయి. వీటిపై మళ్లీ పై అంతస్థులు అనధికారికంగా నిర్మిస్తున్నారు. ఇలాంటివి నిరోధించే వీలుంది. ఇలాంటి భవనాలను గుర్తించి అధికారులు చర్యలు తీసుకోవచ్చు. నిప్పు రవ్వలు మంటలు చెలరేగడానికి ముఖ్య కారణాలు చూస్తే నివసిస్తున్న వారి నిర్లక్ష్యం కనిపిస్తుంది. భవనాల్లో ఎప్పుడో వేసిన విద్యుత్ తీగలు వేలాడుతుంటాయి. నాసిరకం విద్యుత్ వైరింగ్, నిర్వహణ సరిగా లేని పాత వ్యవస్థలు, వాటిపై అధిక లోడు పడేలా ఎసిలు, ఫ్రిజ్‌లు, ఇతర గృహోపకరణాలు ఉపయోగించడం చూడవచ్చు. తాత్కాలిక మరమ్మతులతో షార్ట్ సర్క్యూట్లు, వైరింగ్ కాలిపోవడానికి ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. ముఖ్యంగా పురాతన భవనాలలో, నిబంధనలకు విరుద్ధంగా విస్తరించిన నిర్మాణాలలో ఈ సమస్య తీవ్రంగా ఉంటోంది.ఇది నివాస, వాణిజ్య స్థలాలను క్షణంలో అంటుకునే పదార్థాలుగా మారుస్తుంది. వంట గ్యాస్ సిలిండర్ల లీకేజీలు, లోపభూయిష్టమైన రెగ్యులేటర్లు, గ్యాస్ పైప్‌లైన్లు కూడా ప్రమాదకరమే. సులభంగా మంటలు అంటుకునే పెయింట్లు, రసాయనాలు, ప్లాస్టిక్ వంటి వాటిని అజాగ్రత్తగా నిల్వ చేయడంతో పాటు మనుషుల నిర్లక్ష్యం కూడా ఇటువంటి ప్రమాదాలకు తోడవుతున్నాయి. అజాగ్రత్తగా వదిలేసిన సిగరెట్లు, వంట చేసేటప్పుడు శ్రద్ధ వహించకపోవడం, సరిగా పర్యవేక్షించకుండా హీటింగ్ పరికరాలు వాడటం వంటివి చిన్నగా మొదలై పెద్ద విపత్తులుగా రూపాంతరం చెందుతాయి. కనీస భద్రతా వ్యవస్థలు లేని ప్రదేశాలలో ఈ లోపాలు ప్రాణాంతకంగా మారతాయి. ప్రధానంగా లోడును పట్టించు కోకుండా ఉపయోగించే విద్యుత్ కారణంగా వైర్లు తగలబడి ప్రమాదాలకు దారితీస్తున్నాయి. పాతబస్తీ లాంటి చోట వాణిజ్య, నివాస స్థలాలు పక్కపక్కనే ఉండటం, ఒకే భవనాన్ని వివిధ అవసరాలకు వినియోగించడం అగ్ని ప్రమాదాలకు కారణంగా చూడాలి. హైదరాబాద్ పాతబస్తీ తిరిగి చూస్తే...ఇరుకైన వీధులు, ఒకదానికొకటి ఆనుకుని ఉండే భవనాలతో అస్తవ్యస్థంగా ఉంటాయి. ఇక్కడ గల్లీలు కూడా ఇరుకుగా ఉండి రాకపోకలకు ప్రతిబంధకంగా ఉన్నాయి. దీనికితోడు దొంగకరెంట్ వాడకం కూడా ఎక్కువే. ఓవర్‌లోడ్ అయిన ఎలక్ట్రికల్ సాకెట్లు, అడ్డంగా ఉన్న మెట్ల మార్గాలు వంటి చిన్న చిన్న భద్రతా లోపాలను ఒక పెద్ద ప్రమాదం జరిగే వరకు పట్టించుకోని ధోరణి ఎక్కువగా ఉంటుంది.ఇవన్నీ సవరించాల్సి ఉంది. ఇలాంటి వీధుల్లో ఆధునిక అగ్నిమాపక వాహనాలు, రెస్క్యూ పరికరాలు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి, పనిచేయడానికి అనువుగా ఉండడం లేదు. దీంతో ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు సకాలంలో వాహనాలు చేరుకున్నా..గల్లీల్లో వెళ్లలేక పోవడంతో అవి పెద్ద ప్రమాదాలుగా మారుతున్నాయి. మంటలను నియంత్రించ లేక పోతున్నారు. అక్రమ నిర్మాణాలతో పాటు ఆక్రమణలు కూడా పాతబస్తీలో ఎక్కువే. ప్రమాదాలు జరిగితే ప్రాణాలను కాపాడే అవకాశాలను తక్కువేనని గుల్జార్ హౌజ్ ప్రమాదం గుర్తు చేసింది. ఎందుకంటే అక్కడ ఇరుకైన భవనంలో ఈ ప్రమాదం జరిగింది. కేవలం పొగతో ఊపిరాడ్ సగం జనం చచ్చారు. ప్రజలు తమకున్న చిన్న ఇంటిపై మరో అంతస్తు నిర్మించుకుంటున్నారు. మనిషి దూరేంత సందులో మెట్లు కడుతున్నారు. ఇలా చేయడం వల్ల ప్రమాదాలను నిరోధించలేకపోతున్నారు. అనేక భవనాలు, ముఖ్యంగా పెద్ద నివాస, వాణిజ్య సముదాయాలు కూడా, సరైన అగ్నిమాపక అనుమతులు లేకుండా లేదా కాలం చెల్లిన భద్రతా వ్యవస్థలతో పనిచేస్తున్నాయి. అంతేకాకుండా, అగ్నిప్రమాదాల పట్ల ప్రజలకు అవగాహన లేకపోవడం కూడా ప్రమాదాల తీవ్రతను పెంచుతున్నాయి. వాణిజ్య, నివాస, పారిశ్రామిక, ప్రభుత్వ భవనాలకు తప్పనిసరిగా నిర్ణీత కాల వ్యవధిలో అగ్నిప్రమాదాలకు సంబంధించి ఆడిట్‌లు నిర్వహించాలి. భవనాల యజమానులు, ఆపరేటర్లు, నిర్వాహకులు తమ ప్రాంగణాలలో అగ్ని ప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండేలా ప్రమాణాలను పాటించే బాధ్యతను చట్టపరంగా చేయగలగాలి.విద్యుత్ వ్యవస్థలు, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలను క్రమం తప్పకుండా తనిఖీ నిర్వహణ చేయడం విధిగా మారాలి. ప్రమాదం జరిగినప్పుడు సురక్షితంగా ఎలా బయటపడాలి వంటి విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా పాతబస్తీలో జరిగిన ఈ ఘటనతో నగరంలో అనేక చోట్ల ఇలాంటి ఇరుకైన భవనాల కోసం అసవరమైతే డెమో నిర్వహించాలి.

# శేరిలింగంపల్లి జోనల్ పరిధిలోని అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### –జోనల్ కమిషనర్




**తెలంగాణవీణ శేరిలింగంపల్లి ప్రతినిధి**

శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన కార్పొరేటర్ల సమీక్షా సమావేశంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే, కార్పొరేటర్లు మంజుల రెడ్డి, వి.సింధు ఆదర్శ రెడ్డి, మేట్టు కుమార్ యాదవ్, వి. గంగాధర్ రెడ్డి, బి.రాజ్ కుమార్, దేదీప్య, జగదీశ్వర్ గౌడ్, పుష్ప నగేష్ యాదవ్, అలాగే అన్ని సర్కిళ్ళ ఉప కమిషనర్లు మరియు సూపర్ టెండింగ్ ఇంజనీర్, గేమ్స్ ఇన్స్పెక్టర్ మొదలైన అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే మాట్లాడుతూ అన్ని విభాగల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. సమిష్టి కృషి తో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి కి ప్రతి ఒక్కరు కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై చర్చించడం జరిగిందనీ తెలిపారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇచారు, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని కోరారు. నాలాల విస్తరణ పనులను వేగవంతం చేయాలని , పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, వర్షాకాలం లోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, నాలల విస్తరణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మొగిలి సత్యారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి



**తెలంగాణవీణ జిల్లా ప్రతినిధి. వనపర్తి.**

పెద్దమందడి మండలం, మోజెర్ల వాస్తవ్యులు గట్టు నరసింహులు ఆహ్వానం మేరకు, కూతురు లక్ష్మీ స్వాతి వివాహం దంతనూరులో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహానికి ముఖ్య అతిథిగా మొగిలి సత్యారెడ్డి (జిల్లా ప్రధాన కార్యాదర్శి), సి.పెంటన్న యాదవ్, (పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు), వివాహానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి నిండు నూరేళ్లు పిల్ల పాపలతో సుఖసంతోషాలతో, ఈ నూతన దాంపత్య జీవితాన్ని గడపాలని ఆశీస్సులు అందించడం జరిగింది. ఈ శుభకార్యంలో పాల్గొన్నవారు: మొగిలి సత్యారెడ్డి (జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి), సి.పెంటన్న యాదవ్ (మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు– పెద్దమందడి), కొమ్ము వెంకటస్వామి (మాజీ జెడ్పిటిసి), గట్టు మన్యం (జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి & మాజీ సర్పంచ్), గట్టు దయాకర్ (ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు– పెద్దమందడి), గట్టు రాజు (సోషల్ మీడియా మండల కో ఆర్డినేటర్– పెద్దమందడి), ఎస్.అశోక్ కుమార్ (నేటి వాస్తవాలు–జిల్లా స్టాపర్), బాజా శేఖర్ (పొలిటికల్ పవర్ –స్టేట్ బ్యూరో), మహేష్ (జ్ఞాన తెలంగాణ–రిపోర్టర్), మణిగిల్ల బాలరాజు, మణిగిల్ల సురేష్, కేశవులు (ఎమ్మార్పీఎస్–జిల్లా నాయకులు), నూతన దంపతుల కు ఆశీస్సులు అందజేశారు.

## అమ్మ పల్లె కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుని ఎన్నిక

### –చిన్న గుంట ఆంజనేయులు నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**తెలంగాణవీణ. జిల్లా ప్రతినిధి. వనపర్తి.**

పెద్దమందడి మండలం, అమ్మపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుని, ఎన్నిక గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అందరు కలిసి గ్రామ అధ్యక్షుడిగా చినగుంట ఆంజనేయులు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారికి, గ్రామ పంచాయతీ భవనంకు 20 లక్షలు, అంగన్వాడీ భవనం కు 12 లకు అలాగే ఈ డబ్ల్యు ఎస్ స్కీం నుండి అమ్మపల్లి యుపిఎస్ పాఠశాల కొత్త భవనాలకు, 1కోటి 10 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు, అమ్మపల్లి గ్రామస్తులందరూ హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో, గ్రామ మాజీ ( ప్రస్తుత) సర్పంచ్ బోయిని రమేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ సి. ఆంజనేయులు, సింగిల్ విండో డైరెక్టర్ గౌని వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ చందానగర్ సర్కిల్ కార్యాలయ ముట్టడించిన:యం సి పి.ఐ.(యు)

**తెలంగాణవీణ శేరి లింగంపల్లి ప్రతినిధి**

నాయనమ్మ కుంట వాకింగ్ ట్రాక్ ఎత్తు తగ్గించాలి ఓంకార్ నగర్ వాసులను వరద ముంపు నుండి రక్షించాలి యం సి పి ఐ (యు ) ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కార్యాలయం ముందు ధర్నా

చందానగర్ సర్కిల్ కార్యాలయం ముందు ఓంకార్ నగర్ వాసుల సమస్యలను పరిష్కరించాలని యం సి పీ ఐ (యు ) మియాపూర్ డివిజన్ కార్యవర్గ సభ్యులు జి లలితా అధ్యక్షతన జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి యం సి పీ ఐ( యు) గ్రేటర్ హైదరాబాద్ సహయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని ఓంకార్ నగర్ లో వెనుకబడిన వర్గాలు నిరుపేదలు గత 25 సంవత్సరాల నుండి ఇండ్లు నిర్మించుకొని ఆ సౌకర్యాలతో ఎలాంటి మౌలిక సదుపాయ లేకుండా గుంటలు తొవ్వుకొని నీరు త్రాగి అనారోగ్య బారిన పడుతున్నారు అయినా కనీసం మౌలిక సదుపాయాలు కల్పించలేని ప్రభుత్వాలు హైటెక్ సిటీకి ఆమడ దూరంలో ఉన్న ఈ పేద ప్రజలకు పట్టించు కొనే నాధుడు లేకుండా పోయారు.




స్థానిక కార్పొరేటర్ పేద ప్రజల ఓట్లు అవసరమే తప్ప వాళ్ళ అభివృద్ధికి ఎలాంటి చర్య తీసుకోకుండా బడుగు బలహీన వర్గాల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారు నాయనమ్మ కుంట చెరువు అభివృద్ధి పేరుతో వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామని చెబుతూ చెరువు కట్టను తమ ఇష్టానుసారంగా మలుపుతూ పక్కనే ఉన్న ఆక్రమణదారులకు వంత పాడుతూ వారికి అనుకూలంగా చెరువు కట్టను మలుపులు తిప్పడంతో పేద ప్రకజలకు శాపంగా మారింది భారీ గా మట్టి ఎత్తు పోయడం వలన పక్కనే ఉన్న ఓంకార్ నగర్ వర్షం వచ్చినా మునిగిపోయి ఇండ్లలో వస్తున్నాయి. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా ఓంకార్ నగర్ డ్రైనేజ్ సమస్యను పరిష్కరించకుండా చెరువు కట్ట ఎత్తు పెంచడం వలన ఇవన్నీ సమస్యలు తలెత్తుతున్నాయి

ఈ సమస్య పలుసార్లు కార్పొరేటర్ మరియు అధికారుల దగ్గరికి తీసుకెళ్లిన పట్టించుకోలేదు కాబట్టి ఈ రోజు యంసిపీఐ (యూ) మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్ ఎదురుగా మరియు చందానగర్ సర్కిల్ 21 కార్యాలయం ఎదురుగా బస్తీ వాసులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది సమస్య పరిష్కరించకపోతే భవిష్యత్తులో ప్రజా ఆందోళన ద్వారానే అధికారులు మరియు రాజకీయ నాయకుల మెడలు వంచి పనులు చేపిస్తామని అన్నారు. చందానగర్ సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ ని కలిసి సమస్య వివరించగా వారు సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలోయం సి పి ఐ( యు)మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, మియాపూర్ డివిజన్ సహాయ కార్యదర్శి పల్లె మురళి, పార్టీ గ్రేటర్ నాయకులు అంగడి పుష్ప, దీ విమల, డివిజన్ నాయకులు శివాని, జంగయ్య, ఇషాక్, బస్తీ వాసులు పాల్గొన్నారు

# వైట్ టీ షర్ట్ ఉద్యమం కాంగ్రెస్ ఐదు సూత్రాలకు ప్రతీక....





**-యువజన కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక**
**-మంత్రి శ్రీధర్ బాబు**

**తెలంగాణవీణ,కీసర...**

రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'వైట్ టీ షర్ట్' ఉద్యమం కేవలం ఒక వస్త్ర ధారణ కాదని, ఇది కాంగ్రెస్ పార్టీ ఐదు మార్గదర్శక సూత్రాలకు చిహ్నమని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర లోని బాల వికాస కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైట్ టీ షర్ట్ శిక్షణ శిబిరానికి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జాతీయ యువజన కాంగ్రెస్ నాయకులు నితీష్ కుమార్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసిసి అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు యువజన కాంగ్రెస్




నాయకులకు దిశా నిర్దేశం చేశారు. దేశవ్యాప్తంగా యువజన కాంగ్రెస్ ఒక శక్తిలాగా ఏర్పడుతుందని, రాబోయే రోజుల్లో పార్టీ విజయంలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రశంసించారు. రాహుల్ గాంధీ ఆలోచన విధానాలను, కాంగ్రెస్ పార్టీ విధివిధానాలను యువజన కాంగ్రెస్ నాయకులు మరింత ముందుకు తీసుకెళ్లాలని శ్రీధర్ బాబు సూచించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైట్ టీ షర్ట్ ఉద్యమం చాలా గొప్పదని కొనియాడారు. వైట్ టీ షర్ట్ కేవలం వస్త్రం ముక్క కాదని, ఇది తమ ఐదు మార్గదర్శక సూత్రాలకు చిహ్నమని ఆయన పేర్కొన్నారు. ఆ ఐదు సూత్రాలు కరుణ, ఐక్యత, అహింస, సమానత్వం, అందరికీ పురోగతని వివరించారు. యువజన కాంగ్రెస్ నాయకులంతా దేశంలో బీజేపీ నియంత పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. యువజన కాంగ్రెస్ తరపున ఇలాంటి శిక్షణ శిబిరాలు మరెన్నో నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ సయ్యద్ ఖలీద్, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రవణ్ రావు, పలు జిల్లా, నియోజకవర్గం, మండలాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గండీడ్ మండల కేంద్రంలో 4 వ రోజు టీచర్ ట్రైనింగ్



**తెలంగాణవీణ,గండీడ్...**

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో నాలుగవ రోజు టీచర్ ట్రైనింగ్ ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమైనది. ఆర్.పి లు సంజీవ రెడ్డి, కుర్మయ్య గణితం సబ్జెక్ట్ లో ప్రాథమిక దశ విద్యార్థులకు బోధన అర్థం అయ్యే విదంగా వాళ్ళ స్థాయికి దిగి బోధించాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. నంబర్స్ కు అవగాహన కల్పించాలి.అప్పుడే విద్యార్థులకు గణితంపై ఆసక్తి ఏర్పడుతుంది. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆర్.జనార్దన్, డి.ఆర్.పి హిమబిందు, డి.సంజీవ రెడ్డి, రెడ్డిపల్లి సంజీవ రెడ్డి, మహిపాల్ రెడ్డి,కృష్ణారెడ్డి, దయనంద్,కుర్మయ్య, శ్రీనివాస్, రవీందర్ పి.ఆర్.టి.యు మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, టి.ఎస్.యు.టి.ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, టి.జి.యు. ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, సి.పి.ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దోమ లక్ష్మయ్య మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బోధనలో అత్యాధునిక సాంకేతికతను జోడించి బోధన చేయాలి

**రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకుడు డా. కె నరసింహారావు**

**-జగిత్యాలలో భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం**



**తెలంగాణవీణ,జగిత్యాల జిల్లా...**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల (పురాతన) భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ శిబిరానికి రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకుడు డా. కె నరసింహారావు సందర్శించారు. బోధనలో అత్యాధునిక సాంకేతికతను జోడించి బోధన చేయాలని రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకుడు డా. కె నరసింహారావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు సన్నద్ధం అయినట్లు తెలిపారు అందులో భాగంగానే ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఆసక్తి కలిగేలా అత్యాధునిక సాంకేతిక పద్ధతులను బోధనలో వినియోగించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ రిసోర్స్ పర్సన్లు సి హెచ్ శ్రీనివాస్ రావు, చంద్రశేఖర్, రాజ్ కుమార్, దేవేందర్, జగదీశ్వర్, కృష్ణ సాయి , ఉపాధ్యాయులు బి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# మండల అధ్యక్ష పదవి కోసం,అంతర్గత పోరు

**-ఎవరికి వారే అధ్యక్షులుగా నామినేషన్,**
**అదృష్టం ఎవరిని వరించెను**

**తెలంగాణవీణ/చేగుంట**

మెదక్ జిల్లా, చేగుంట మండలం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం అంతర్గత పోరు పాత కొత్త అనే పదానికి అర్థం లేదు వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల మరియు బ్లాక్ జిల్లా అధ్యక్ష పదవుల కోసం అప్లికేషన్ లు అందజేశారు, ఎక్కువ పోటీ మండల అధ్యక్ష పదవి కోసం 25 మంది అప్లికేషన్ పెట్టుకున్నారు, జిల్లా ఇంచార్జీలు మెట్టు సాయి తెలియజేశారు, మండల అధ్యక్ష పదవి కోసం, ఎవరికి వారే నేనే అధ్యక్షుని అని డప్పు కోరుకుంటున్నారు, అలానే కొన్ని రోజుల నుంచి పెండింగులో ఉన్న,మండల మార్కెట్ చైర్మన్ కోసం కూడా కష్టపడిన



కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,కాకుండా నిన్న మొన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పార్టీలోకి వచ్చిన వ్యక్తులు, మార్కెట్ పదవి, నాకే ఇవ్వల్లి, నాకే మంత్రి అండ ఉంది అని మాజీ మంత్రి అండకూడ ఉంది అంటు వారికి వారే పేపర్ ప్రకటనలు ఇచ్చుకోవడం, జరుగుతుంది, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రాకముందు పార్టీ కోసం కష్ట పడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలం, ఏమి కావాలి మేము ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ జెండనే మొస్తూనే ఉండల మాకు డబ్బు లేకపోవచ్చు కానీ ప్రజల బలం ఉంది ఒకవేళ నిన్న మొన్న వచ్చిన వారికి పదవి ఇచ్చిన పాత క్యాడర్,నుంచి కష్టాలు తప్పవు,అని కొంత మంది ఆలోచనలు, వ్యక్త మవుతున్నాయి, ఇది గమనించి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు పార్టీ జెండా పట్టుకున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి, వారు కోరారు.

## దేవరకొండ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణ తరగతులలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



**తెలంగాణవీణ,దేవరకొండ :**

దేవరకొండ పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల ప్రైమరీ ఎస్జీటీ స్థాయి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణలో భాగంగా నాలుగవ రోజు శుక్రవారం దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న తరగతుల శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ఉద్దేశించిమాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు తమ పిల్లల వలె భావించి విద్యను అందించాలని ఎమ్మెల్యే బాలు నాయక్ ఉపాధ్యాయులకు చూపించారు. దేవరకొండలో ఇంటర్నేషనల్ స్కూల్ మంజూరు కి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు కి కూడా కృషి చేస్తానని తెలియజేయడం జరిగిందీ. ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల విద్యాధికారి మాతృనాయ క్ రిసోర్స్ పర్సన్స్ సంపత్ రాజు ఎంఐఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస చారి మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శిక్షణ తరగతులలో

## వడియారం 'బడిబాట' కరపత్రాలు ఆవిష్కరించిన మండల విద్యాధికారి.



**తెలంగాణ వీణ /చేగుంట**

మెదక్ జిల్లా, చేగుంట మండలంలోని వడియారం ప్రాథమిక పాఠశాల 'బడిబాట' కరపత్రాలను మండల విద్యాధికారి నీరజ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యం.ఈ.ఓ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని మన ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ఉచిత పాఠ్యపుస్తకాలు, వర్క్ పుస్తకాలు,యూనిఫామ్స్ తో పాటు అంకితభావం, ఉన్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులచే విద్యా బోధన ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిద్దిరాములు, ఉపాధ్యాయులు ప్రియదర్శిని, వసంత, సంతోషిమాత,అమరేశ్వరి మరియు మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**తెలంగాణవీణ,నాంపల్లి...**

శుక్రవారం నాడు నాంపల్లి మండల కేంద్రంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారీ సహకారంతో 31 మంది లబ్ధిదారులకి 8 లక్షల 48 వేల రూపాయలు చెక్కులు నాంపల్లి మండలంలో మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య ఆధ్వర్యంలో మండలంలో ఉన్నటువంటి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేతాళ్ళ కొండల్ జిల్లా నాయకులు గజ్జల శివారెడ్డి నాంపల్లి పట్టణ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్ బట్టు జగన్ యాదవ్ మాజీ సర్పంచ్ చందు యాదవ్ మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి చిలుకూరు బిక్షం కోరే కిషన్ జంపాల సైదులు సంగం గణేష్ పంగ కొండయ్య గాదెపాక నాగరాజు చత్రపతి కోరే శివ జల ముత్తయ్య బిరుడోజు స్వామి మహిళా నాయకురాలు బిరుధోజు ఉషారాణి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల మహిళా సమాఖ్య ఎన్నిక



**తెలంగాణవీణ,చిన్న శంకరంపేట్...**
మండల మహిళా సమాఖ్య కొత్త పాలకవర్గ సభ్యులను ఎన్నుకున్నారు, అధ్యక్షురాలుగా ఆవుల సౌజన్య, ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి నిర్మల, కోశాధికారిగా సంతోష, ఉపాధ్యక్షురాలుగా రాణి, సహాయ కార్యదర్శిగా కవితలను ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో ఏపిఎం లక్ష్మీనారాయణ, సీసీలు యశోద, రాజు, నాగరాజు,కిషన్ అకౌంటెంట్ ధనలక్ష్మి ,ఆపరేటర్ పెంటేష్ మరియు గ్రామ సంఘం లీడర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# తంగడపల్లి హనుమాన్ ఆలయ నిర్మాణానికి శ్రీధర్ విరాళం

**-రూ.2.90.000 అందజేత**

**-మోరంపూడి శ్రీధర్ పద్మజ దంపతులను సన్మానించిన ఆలయ కమిటీ**



**తెలంగాణవీణ,చేవెళ్ల...**
చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తున్నారు. ఆలయం ధ్వజస్తంభం కోసం హైదరాబాద్ మణికొండకు చెందిన మోరంపూడి శ్రీధర్, పద్మజ దంపతులు ఆలయ నిర్మాణంలో తన వంతు సహకారంగా రూ.2.90.000 విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సత్తయ్య గౌడ్ ఆలయ కమిటీ తరపున శాలువాతో వారిని ఘనంగా సత్కరించారు.అనంతరం మోరంపూడి శ్రీధర్ మాట్లాడుతూ. గ్రామంలో హనుమాన్ దేవాలయం నిర్మించడం ఊరికి ప్రజలందరూ ఎంతో అదృష్టంగా భావించాలని అన్నారు. చేపట్టే ప్రతి పనిలో హనుమాన్ నామం స్మరిస్తే ఆ పని తక్షణమే నెరవేడుతుందని పేర్కొన్నారు.గ్రామాలలో ఉన్నటువంటి భక్తులు ఎవరైనా హనుమాన్ దేవాలయానికి వెళితే ఆ శక్తి ప్రభావం మనపై ఎంతగానో ఉంటుందని దేశభక్తితో పాటు దైవ చింతన ప్రతి ఒక్కరికి ఉండాలని తెలిపారు. హనుమాన్ దేవాలయానికి తన వంతు సహకారాన్ని అందించినందుకు ఎంతగానో సంతోషంగా ఉందని శ్రీధర్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అనూష సత్తయ్యగౌడ్, రాములు గౌడ్, చంద్రయ్యగౌడ్, గొంగుపల్లి వెంకటయ్య, కావలి నారాయణ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సుల ఫిట్నెస్ పై అవగాహన కల్పించిన మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య



**తెలంగాణవీణ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా...**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వెంకట పుల్లయ్య స్కూల్స్, కాలేజీలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో స్కూల్ బస్సు ఫిట్నెస్ ఇతర భద్రత విషయాలు భద్రాచలం యూనిట్ కార్యాలయంలో డ్రైవర్లకు అవగాహన కల్పించారు.స్కూల్ బస్సులు కాలేజీ బస్సులు నడిపేటప్పుడు చాలా జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు. నియమ నిబంధన పాటించాలని స్కూల్ బస్సు ఫిట్నెస్ గా ఉండే విధంగా చూసుకోవాలని పేర్కొన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ సమయానికి రెన్యువల్ చేయించుకోవాలని మద్యపానం సెల్ ఫోన్ డ్రైవింగ్ లో దూరంగా ఉండాలని ట్రాఫిక్ రూల్స్ పై సరైన అవగాహన కలిగి ఉండాలని ఆయన తమ అవగాహన కార్యక్రమంలో డ్రైవర్లకు తెలిపారు తమ విజ్ఞప్తి పరిశీలించి డ్రైవర్లకు స్కూల్ బస్సు నడపటం మరియు విద్యార్థుల రక్షణకు సంబంధించి స్కూల్ బస్సులు తగు జాగ్రత్తలతో నడపాలని డ్రైవర్లకు అవగాహన కల్పించడం పట్ల మణుగూరు ఏరియా సామాజిక సేవకులు కర్నే బాబురావు పుల్లయ్య గారికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా స్కూల్ బస్సు డ్రైవర్లకు క్లీనర్లకు చట్టబద్ధంగా రావాల్సిన వేతనాలు మరియు ఇతర సౌకర్యాలకు సంబంధించి కూడా అధికారులు స్పందించి న్యాయం చేయాలి కోరారు.

# గ్రామీణ ఉపాధి హామీ పని కార్మికులకు రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలి

**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి**



**తెలంగాణవీణ,నాంపల్లి...**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని ఈనెల 30న కలెక్టరేట్ ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి పిలుపునిచ్చారు. నాంపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి పనులను, శుక్రవారం రోజున పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నా అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం గ్రామీణ ఉపాధి చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నదని అన్నారు.రోజు రోజుకు కూలీల సంఖ్య పెరుగుతుంటే బడ్జెట్లో నిధులు మాత్రం తగ్గిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఈ సంవత్సరం 2.50 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని అడిగితే రూ 86 లక్షల కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. రాష్ట్రంలో ఆరు కోట్ల పని దినాలు అవసరం ఉంటే మూడు కోట్ల పని దినాలు మాత్రమే కల్పించిందని మిగతా పని దినాలు కూలీలు ఏం చేయాలని ప్రశ్నించారు. కొత్త కొత్త జీవోలు తెచ్చి ఉపాధి హామీని, అందులో పని చేస్తున్న కూలీలను ఇబ్బందుల పాలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని, కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని, పని ప్రదేశంలో త్రాగునీరు , నీడకు టెంట్ , మెడికల్ కిట్టు వంటి సౌకర్యాలు కల్పించాలని, భార్యాభర్తలకు గడ్డపార, తట్ట , పార , కొడవలి, గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలని, సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని, నాలుగు కిలోమీటర్ల దాటితే లోకల్ ఆటో చార్జీలు చట్ట ప్రకారం ఇవ్వాలని, ఆధార్ కార్డు ఆన్లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతలు ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతి రద్దు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వాచర్లు, మెట్లను ప్రత్యేకంగా గుర్తించాలని, ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యం అందించాలని, మరణిస్తే 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, కార్మికులు పని అడిగినప్పుడు పని ఇవ్వకుంటే చట్టం ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలే డిమాండ్స్ తో నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు, పేదలు ఎత్తున పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మికులు నున్నగోకుల మారయ్య, నాంపల్లి సాలమ్మ, లక్ష్మమ్మ అలివేలు, బుచ్చమ్మ, కలమ్మ సుగుణమ్మ, ముత్తమ్మ, అందాలు పద్మ ఎల్లమ్మ నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బాలింత రాజేశ్వరి మృతి చెందిన సంఘటనపై జిల్లా కలెక్టర్ కీలక ఆదేశం

**-మిర్యాలగూడ శిరీష ఆస్పటల్ పై మెజిస్ట్రేట్ తొ విచారణకు ఆదేశం**

**-ప్రభుత్వ వైద్యులు రోగులను ప్రైవేట్ ఆస్పత్రికి రిఫర్ చేసినట్లయితే కఠిన చర్యలు... జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి**



**తెలంగాణవీణ,మిర్యాలగూడ...**
మిర్యాలగూడ పట్టణంలోని శిరీష హాస్పిటల్ కి కాన్పు (డెలివరీ) కోసం వచ్చిన దామరచర్ల మండలం జైత్రం తండాకు చెందిన హడావత్ రాజేశ్వరి కి వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యం సరిగా లేనప్పటికీ సకాలంలో ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడంలో నిర్లక్ష్యం వహించి రాజేశ్వరి మృతికి కారణమైన మిర్యాలగూడ శిరీష హాస్పిటల్ పై మేజిస్టిరియల్ విచారణ పాటు శాఖ పరమైన విచారణకు ఆదేశిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. 2024 డిసెంబర్లో మృతురాలు రాజేశ్వరి కాన్పు కోసం మిర్యాలగూడలోని శిరీష ఆస్పత్రికి వెళ్ళగా అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ శిరీష చివరి క్షణం వరకు ఆసుపత్రిలో ఉంచుకొని అనంతరం నల్గొండలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి పంపించారు. డిసెంబర్ 28న నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ప్రసవ అనంతరము రాజేశ్వరి మృతి చెందిన విషయం తెలిసిందే రాజేశ్వరి మృతి చెందిన సంఘటన లో నిర్లక్ష్యం వహించిన మిర్యాలగూడ శిరీష ఆసుపత్రి పై మెజిస్ట్రేటుబుల్ విచారణకు ఆదేశించినట్టు జిల్లా కలెక్టర్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని ఉదయ ఆదిత్య భవన్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో మాతృ మరణాలపై నిర్వహించిన సమీక్ష సందర్భంగా ఈ కేసు విచారణకు రాగా వైద్యాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇలాంటి సంఘటనలు జిల్లాలో పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేషంట్ల అవగాహన లోపం నిర్లక్ష్యం తదితర కారణాలవల్ల మాతృ మరణాలు సంభవించకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడి కార్యకర్తలు మొదలుకొని ఆశ వర్కర్లు ఏఎన్ఎం లు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు సిబ్బంది గ్రామాలలో గర్భిణీ స్త్రీలు, గర్భిణీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రసావ సమయంలో తీసుకొని చేయించుకునే పరీక్షలు, తదితర అన్ని అంశాల పట్ల వారికి అవగాహన కల్పించాలని అన్నారు. మహిళలు గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవం అయ్యే వరకు నిరంతరం ఏ ఎన్ సి చెకప్ తో పాటు ఈడిడి ప్రకారం సుఖ ప్రసాదం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఈ మధ్యలో ఏదైనా ఆరోగ్య సమస్యలు తలెత్తినట్లయితే తక్షణమే చికిత్స అందించాలని ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం స్థాయిలో సాధ్యం కానట్లయితే ఏరియా ఆసుపత్రులకు రిఫర్ చేయాలని అన్నారు. ప్రభుత్వ వైద్యులు రోగులను ప్రైవేటు ఆసుపత్రికి రిఫర్ చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఇంజనీరింగ్ బి కేటగిరి నోటిఫికేషన్ రాకుండానే బిటెక్ అడ్మిషన్ అమ్ముకుంటున్న కళాశాల ల గుర్తింపును రద్దు చేయాలి

**-ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి**

**తెలంగాణ వీణ/ఓయూ:**
ప్రతి ఏటా ఇంజనీరింగ్ కళాశాల యజమాన్యం తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ బి కేటగిరి నోటిఫికేషన్ రాకుండానే బిటెక్ అడ్మిషన్ లు అమ్ముకుంటూ వందల కోట్లు ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం దండుకుంటుందని వారి పైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్ట రెడ్డి, మరియు వైస్ చైర్మన్ ఇటుకల పురుషోత్తం లను కలిసి వినతి పత్రం అందజేసిన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ ప్రవేట్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం రూల్ ఆఫ్ రిజర్వేషన్లు పాటించకుండా, బీటెక్ కౌన్సిలింగ్ తేదీలు రాకముందే ప్రవేట్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం బి కేటగిరి ద్వారా బీటెక్ సీట్లను




అమ్ముకుంటూ వందల కోట్లు దండుకుంటూ ఎస్సీ, ఎస్టీబీసీ మైనార్టీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని,



అధ్యాపకులు లేకుండా కాలేజీ నడిపిస్తున్నారు వీరిపైన చట్టపరమైన చర్యలు తీసుకొని కళాశాల గుర్తింపును రద్దు చేయాలని ఉన్నత విద్యా మండలి చైర్మన్, వైస్ చైర్మన్ లకు కోరడం జరిగింది.

# బిజినెస్

# నయా లుక్‌తో టాటా అల్ట్రోజ్..
# వచ్చే నెల 2 నుంచి బుకింగ్‌లు

## ప్రారంభ ధర రూ.6.89 లక్షలు




**తెలంగాణవీణ, బిజినెస్ ముంబై,**
దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటర్స్ సరికొత్త మాడల్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ మాడల్ అల్ట్రోజ్‌ను సరికొత్తగా డిజైన్ చేసి మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఏడు రకాల్లో లభించనున్న ఈ కారు రూ.6.89 లక్షల ప్రారంభ ధరతో లభించనున్నది. గరిష్ఠంగా రూ.11.49 లక్షలుగా నిర్ణయించింది. ఈ ధరలు నూఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. 1.2 లీటర్ల 3 సిలిండర్ పెట్రోల్ ఇంజిన్, 1.5 లీటర్ల 4 సిలిండర్ టర్బో డీజిల్ ఇంజిన్‌తో తయారు చేసింది. వచ్చే నెల 2న బుకింగ్‌లు ఆరంభించనున్న సంస్థ..అదే నెల చివరి నుంచి బుకింగ్ చేసుకున్న కస్టమర్‌కు అందచేయనున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా టాటా మోటర్స్ ప్యాసింజర్ వాహన ఎండీ శైలేష్ చంద్ర మాట్లాడుతూ..ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్యాసింజర్ వాహన విక్రయాలు సింగిల్ డిజిట్‌కు పరిమితంకానున్నట్లు చెప్పారు.

**కారు ఫీచర్లు..**
-అన్ని వైపుల చూసే విధంగా కెమెరా
-వాయిస్‌తో ఎలక్ట్రిక్ సన్‌రూఫ్ కంట్రోల్
-వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో అండ్ యాపిల్ కార్‌ప్లే, వైర్‌లెస్ చార్జింగ్, డ్యూయల్ 65వాట్ల టైప్ సీ ఫాస్ట్ చార్జర్, ఎయిర్ ప్యూరిఫైర్
-10.25 ఇంచుల ఆల్ట్రా వ్యూ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్
-ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, ఈఎస్‌పీ స్టాండర్డ్‌తో తీర్చిదిద్దింది

# నష్టాల నుంచి బయటపడ్డ మార్కెట్లు..


## 769 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్..



**తెలంగాణవీణ, బిజినెస్**
దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. గురువారం భారీ నష్టాల్లో ముగిసిన మార్కెట్లు శుక్రవారం భారీగా పెరిగాయి. అమెరికా బాండ్లపై రాబడులు తగ్గడం కలిసివచ్చింది. ఐటీ, ఎఫ్‌ఎంసీజీ, ఫైనాన్షియల్, బ్యాంకింగ్ రంగాల షేర్లు రాణించడంతో మార్కెట్లు భారీగా పెరిగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 80,897.00 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,897.00 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. గరిష్టంగా 81,905.17 పాయింట్లు పెరిగింది.చివరకు 769.09 పాయింట్లు పెరిగి.. 81,721.08 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 243.45 పాయింట్లు లాభపడి.. 24,853.15 వద్ద ముగిసింది. ఎటర్నల్, పవర్‌గ్రిడ్, ఐటీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎస్‌బీఐ లెఫ్ ఇన్సురెన్స్, నెస్లే, అదానీ పోర్ట్స్, యాక్సిస్ బ్యాంక్, ట్రెండ్ లాభాల్లో ముగిశాయి. ఇక సన్‌ఫార్మా, గ్రాసిమ్ నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ ఎఫ్‌ఎంసీజీ 1.6 శాతం, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్, నిఫ్టీ ఐటీ ఒక్కొక్కటి ఒకశాతం పెరిగాయి. బ్యాంక్ 0.8 శాతం, మెటల్, పీఎస్‌యూ బ్యాంక్, 0.7 శాతం నుంచి 0.5 శాతం వరకు పెరిగాయి. ఫార్మా మాత్రమే 0.4 శాతం పడిపోయింది.

# మోదీ ప్రభుత్వానికి ఆర్‌బీఐ భారీ గిఫ్ట్..

## రూ.2.69లక్షలకోట్ల డివిడెండ్‌ని ప్రకటించిన రిజర్వ్ బ్యాంక్..!




**తెలంగాణవీణ, బిజినెస్**
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కేంద్ర ప్రభుత్వానికి భారీ గుడ్‌న్యూస్ చెప్పింది. 2025 ఆర్థిక సంవత్సరానికి రూ.2.69 లక్షల కోట్ల భారీ డివిడెండ్‌ను ఇవ్వబోతున్నది. 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.2.10 లక్షలు ఇచ్చిన విషయం తెలిసిందే. దాంతో ఈ ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక లోటును 4.4 శాతానికి తగ్గించడంలో మోదీ ప్రభుత్వానికి ఉపయోగపడనున్నది. గత సంవత్సరంలో పోలిస్తే.. 2025 ఆర్థిక సంవత్సరంలో డివిడెండ్ 37.37శాతం పెరిగింది. కంటింజెన్సీ రిస్క్ బఫర్ 6.5 శాతం నుంచి 7.50 శాతానికి పెరిగింది. ఇదిలా ఉండగా.. ఆర్‌బీఐ రూ.3లక్షల కోట్ల వరకు డివిడెండ్‌ను బదిలీ చేసే అవకాశం ఉందని పలు నివేదికలు తెలిపాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్ ఆర్‌బీఐ, ప్రభుత్వ రంగ ఆర్థిక సంస్థల నుంచి రూ.2.56 లక్షల కోట్ల డివిడెండ్ ఆదాయాన్ని అంచనా వేసింది. శుక్రవారం జరిగిన 616వ సెంట్రల్ బోర్డు సమావేశంలో ఆర్‌బీఐ అధికారులు, ప్రపంచ-దేశీయ ఆర్థిక పరిస్థితిని సమీక్షించారు. ఇందులో అంచనాలకు వచ్చే నష్టాలున్నాయి.మోదీ నేతృత్వంలోని ప్రభుత్వానికి రూ.2,68,590.07 కోట్ల మిగులును బదిలీ చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా బోర్డు సీబీఆర్‌ను పెంచుతున్నది. ఇది మొండి రుణాలు, పడిపోతున్న ఆస్తి విలువలు, సిబ్బంది ఖర్చులు తదితర నష్టాలను కవర్ చేసేందుకు సహాయపడనున్నది. ఈ మొత్తం చెల్లింపుతో 2025-26 ఆర్థిక సంవత్సరం కోసం వార్షిక బడ్జెట్‌లో అంచనా వేసిన రూ. 2.2 లక్షల కోట్లు మించిపోనున్నది. రూపాయి మారక విలువను కాపాడేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల రికార్డు స్థాయిలో డాలర్ అమ్మకాలు చేపట్టిన విషయం తెలిసిందే. 2024 సెప్టెంబర్ ముగింపు నాటికి భారత్ వద్ద రికార్డు స్థాయిలో 704 బిలియన్ డాలర్ల విదేశీ మారకం నిలువలు ఉండగా.. 2024 ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి 2025 మధ్య 371.6 బిలియన్ డాలర్లను విక్రయించినట్లుగా అంచనా. ఈ నిధులు కేంద్ర ప్రభుత్వానికి ఆర్థిక లోటును తగ్గిస్థాయని, ప్రభుత్వ వ్యయం, బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని సైతం పెంచుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

# టాప్ 2 నుంచి గుజరాత్ టైటాన్స్ ఔట్..?
# జాక్‌పాట్ కొట్టిన బెంగళూరు, పంజాబ్..




**తెలంగాణవీణ, క్రీడలు :**
ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో లీగ్ దశ చివరి దశకు చేరుకుంది. ప్లేఆఫ్స్‌కు చేరుకునే 4 జట్లు నిర్ణయమైంది. గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్లు మొదటి నాలుగు స్థానాల్లో తమ స్థానాన్ని నిర్ధారించుకున్నాయి. అయితే, ఇప్పుడు టాప్-2లో నిలిచే పోరాటం తీవ్రమైంది. ఇందులో ఆర్‌సీబీ, పంజాబ్ కింగ్స్ జట్లకు పెద్ద అవకాశం ఉంది. అదే సమయంలో గుజరాత్ టైటాన్స్ జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది.

**ప్లేఆఫ్‌లకు ముందు కీలక మ్యాచ్..**
లీగ్ దశలో ఇప్పటివరకు ఉన్న పరిస్థితి ప్రకారం, గుజరాత్ టైటాన్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. ఇప్పటి వరకు 13 మ్యాచ్‌ల్లో 9 విజయాలు, 18 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. గుజరాత్ టైటాన్స్ నెట్ రన్ రేట్ ం0.602గా ఉంది. మరోవైపు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ రెండూ 12 మ్యాచ్‌ల్లో 8 విజయాలు, 17 పాయింట్లతో వరుసగా రెండవ, మూడవ స్థానంలో ఉన్నాయి. ఆర్‌సీబీ నెట్ రన్ రేట్ ం0.482 కాగా, పంజాబ్ కింగ్స్ నికర రన్ రేట్ ం0.389గా ఉంది. ముంబై ఇండియన్స్ 13 మ్యాచ్‌ల్లో 8 విజయాలు, 16 పాయింట్లతో నాల్గవ స్థానంలో ఉంది. నెట్ రన్ రేట్ ం1.292గా ఉంది.

గుజరాత్ టైటాన్స్ ప్రస్తుతం ముందంజలో ఉండవచ్చు. కానీ, ఇప్పుడు టాప్-2తో లీగ్ దశను ముగించడం చాలా కష్టంగా కనిపిస్తోంది. ఎందుకంటే, లక్నోతో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. దీంతో బిగ్ షాక్ తగిలింది. గుజరాత్ టైటాన్స్ జట్టుకు లీగ్ దశలో ఇప్పుడు ఒకే ఒక మ్యాచ్ మిగిలి ఉంది. ఈ సందర్భంలో గరిష్టంగా 20 పాయింట్లను చేరుకోవచ్చు. RCB, పంజాబ్ కింగ్స్ 20 కంటే ఎక్కువ పాయింట్లు పొందే అవకాశం ఉంది.

# వీడ్కోలుకు వేళైంది..
# ఫ్రెంచ్ ఓపెన్‌తో రాకెట్ వదిలేస్తున్నా



**తెలంగాణవీణ, క్రీడలు :**
మాజీ ఛాంపియన్ కరోలినె గార్సియా త్వరలోనే టెన్నిస్‌కు టాటా చెప్పనుంది. ఫ్రెంచ్ ఓపెన్ తనకు చివరి టోర్నీ అని వెల్లడించిదీ ఫ్రాన్స్ బ్యూటీ. మట్టి కోర్టులో చెలరేగేందుకు సిద్ధమవుతన్న కరోలినా శుక్రవారం మాట్లాడుతూ తన రిటైర్మెంట్ ఆలోచనను తెలియజేసింది. '15 ఏళ్లుగా పలు గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో ఆడాను. దాదాపు 25 ఏళ్లుగా టెన్నిస్ కోసమే ప్రతి సెకను వెచ్చించాను. ఇక నా కెరియర్‌కు ముగింపు పలికి కొత్త ఇన్నింగ్స్ మొదలు పెట్టాల్సిన సమయం వచ్చేసింది' అని కరోలినా వెల్లడించింది.'చివరిసారిగా ఫ్రెంచ్ ఓపెన్ ఆడబోతున్నా. ఇదే నాకు ఆఖరి టోర్నమెంట్. అయితే.. మరికొన్ని టోర్నీలు ఆడగల సామర్థ్యం నాకుంది. ఇన్నేళ్లు టెన్నిస్ ఆడడం అంత సులువ కాదు. పలుమార్లు గాయాలు వేధించినా.. ఆటను మాత్రం వదల్లేదు గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ఆటను ప్రేమించాను. విమర్శలను కూడా పాజిటివ్‌గానే తీసుకున్నా. నా జీవితంలో మర్చిపోలేని అనుభవాలను మిగిల్చినందుకు నేను టెన్నిస్‌కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను.ఈ ఆట నన్ను ద్రుఢమైన మహిళగా తీర్చిదిద్దింది. అయితే.. నా శరీరం, నా మనసు ఒకటే చెబుతున్నాయి. ఇక చాలు.. వీడ్కోలుకు వేళ అయిందని. సో.. నాకెంతో ఇష్టమైన మట్టి కోర్టు టోర్నీతో అల్విదా పలకబోతున్నా' అంటున్న కరోలినా 2016, 2022లో ఫ్రెంచ్ ఓపెన్ డబుల్స్ టైటిల్ గెలుపొందింది. తన సుదీర్ఘ కెరీర్‌లో ఈ ఫ్రాన్స్ అందం 11 ట్రోఫీలు సాధించింది. ఈమధ్యే యూఎస్ ఓపెన్‌లో సెమీఫైనల్ చేరిన కరోలినా ఫ్రెంచ్ ఓపెన్‌లో సత్తా చాటాలని భావిస్తోంది. ప్రస్తుతం 145వ ర్యాంకర్ అయిన కొరోలినా తొలి రౌండ్‌లో క్రొయేషియా - అమెరికా క్రీడాకారిణి అయిన బెర్నార్డా పెరాను ఢీ కొట్టనుంది.

# స్పోర్ట్స్

## పంజాబ్ కింగ్స్ జట్టులో వివాదం..
## కోర్టుకెక్కిన బాలీవుడ్ నటి ప్రీతి జింటా..!




**తెలంగాణవీణ, క్రీడలు :**
ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో పంజాబ్ కింగ్స్ సహ యజమాని, బాలీవుడ్ నటి ప్రీతి జింటా కోర్టును ఆశ్రయించారు. పంజాబ్ కింగ్స్ జట్టు యాజమాన్య సంస్థ కేపీహెచ్ డ్రీమ్ క్రికెట్ ప్రైవేట్ లిమిటెడ్ సహ డైరెక్టర్లు మోహిత్ బర్మన్, నెస్ వాడియాలకు వ్యతిరేకంగా ఆమె చండీగఢ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఏప్రిల్ 21న జరిగిన ఈజీఎం చట్టబద్ధత, సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కోర్టులో సవాల్ చేశారు. ఏప్రిల్ 21న జరిగిన ఈజీఎంలో మునీష్ ఖన్నాను కొత్త డైరెక్టర్‌గా నియమించిన విషయం తెలిసిందే. అయితే, సమావేశం నిర్వహణలో కంపెనీల చట్టం, 2013లోని నిబంధనలు, ఇతర సెక్రటేరియల్ నియామకాలు పాటించడంలో ప్రీతి జింటా పిటిషన్‌లో ఆరోపించారు. అయితే, ఏప్రిల్ 10న మెయిల్ ద్వారా సమాచారం అందించినప్పటికీ.. తాను లేవనెత్తిన అభ్యంతరాలను పట్టించుకోలేదని ఆరోపించారు.ప్రీతి జింటాతో పాటు మరో డైరెక్టర్ కరణ్ పాల్ సైతం సమావేశంలో పాల్గొన్నారు. ప్రీతితో పాటు కరణ్ సైతం మునీష్ కన్నా నియమాకాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అయినా మోహిత్ బర్మన్, నెస్ వాడియా మద్దతు సమావేశాన్ని కొనసాగించి.. తన నియామకాన్ని ఖరారు చేసినట్లు ప్రీతి తన ఫిర్యాదులో పేర్కొంది. ఏప్రిల్ 21న జరిగిన సమావేశం, అందులో తీసుకున్న నిర్ణయాలన్నింటిని రద్దు చేయాలని ప్రీతి కోర్టును కోరారు. మునీష్ ఖన్నా డైరెక్టర్‌గా వ్యవహరించకుండా నిరోధించాలని కోరారు. కేసు పరిష్కారమయ్యే వరకు తాను, కరణ్ పాల్ లేకుండా మునీష్ కన్నా ప్రేమయం లేకుండా కంపెనీ బోర్డు.. సర్వసభ్య సమావేశం నిర్వహించకుండా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ పరిణామం ఐపీఎల్ వర్గాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఆటతీరు గురించి మాట్లాడుకుంటున్న అభిమానులు, ఇప్పుడు యాజమాన్య సంక్షోభం చర్చనీయాంశమైంది.



# ఆనందంగా రిటైర్మెంట్ ప్రకటించేస్తా..

## రష్మిక ఇలా ఎందుకు అన్నట్టు.?

తెలంగాణవీణ, సినిమా :
ప్రజెంట్ సౌత్ నార్త్ ఇండస్ట్రీలో వరుస సినిమాలతో బిజీగా ఉన్న వన్ అండ్ ఓన్లీ బ్యూటీ రష్మిక మందన్న. ఓ వైపు కమర్షియల్ సినిమాలు, మరో వైపు ప్రయోగాలు కూడా చేస్తున్న ఈ భామ, కమర్షియల్ సక్సెస్‌ల విషయంలోనూ అందరికంటే ముందే ఉన్నారు.గత ఏడాది పుష్ప 2 ది రూల్ సినిమాతో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్నారు. హిందీలో కూడా సినిమాలు చేస్తున్నారు. కెరీర్ ఇంత హైలో ఉన్న టైమ్‌లో రిటైర్మెంట్ గురించి ఓ ఈవెంట్లో ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు రష్మిక మందన్న.గతంలో బాలీవుడ్ బ్లాక్ బస్టర్ హిస్టారికల్ మూవీ ఛావా ట్రైలర్ లాంచ్‌లో పాల్గొన్న రష్మిక ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. ఈ సినిమాలో ఛత్రపతి శంభాజీ మహారాజ్ భార్యగా నటించిన రష్మిక... ఈ అవకాశం తనకు రావటం అదృష్టంగా భావిస్తున్నా అన్నారు.వరుసగా గ్లామర్ రోల్స్‌లో అదరగొట్టిన రష్మిక ఈ సినిమాలో చీరకట్టులో హుందాగా కనిపించరు. ఇంత మంచి క్యారెక్టర్ చేసిన తరువాత తాను ఆనందంగా రిటైర్మెంట్ ప్రకటించేస్తా అంటూ షాకింగ్ కామెంట్ చేశారు రష్మిక.శ్రీవల్లి సీరియస్‌గా అనకపోయినా... ఆమె నోటి నుంచి రిటైర్మెంట్ అన్న మాట రావటంతో ఒక్కసారిగా షాక్ అయ్యారు ఫ్యాన్స్. సరదాగా కూడా అలాంటి కామెంట్స్ చేయొద్దంటూ రిక్వెస్ట్ చేస్తున్నారు.




# ‘ఘటికాచలం’ ట్రైలర్ విడుదల ఉత్కంఠ రేపుతున్న సస్పెన్స్ థ్రిల్లర్!

తెలంగాణవీణ, సినిమా :
నిఖిల్ దేవాదుల కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ‘ఘటికాచలం’ . సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కిన ఈ సినిమాకు అమర్ కామెపల్లి దర్శకత్వం వహిస్తుండగా.. ఎం.సి.రాజు నిర్మించారు. ఈటీవీ ప్రభాకర్, ఆర్వికా గుప్తా, జోగి నాయుడు, సంజయ్ రాయ్ చుర, దుర్గాదేవి వంటి తారలు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటించారు. ఇటీవల షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ చిత్రం మే 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది.ఈ ట్రైలర్ చూస్తుంటే.. సస్పెన్స్, థ్రిల్లింగ్ అంశాలు సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. ముఖ్యంగా, నిఖిల్ దేవాదుల నటన, ఆయన పలికిన డైలాగ్స్ సినిమాకు ప్రధాన బలంగా నిలుస్తాయని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ఈ సస్పెన్స్ థ్రిల్లర్‌ను ప్రముఖ నిర్మాత ఎస్.కె.ఎన్. మరియు స్టార్ డైరెక్టర్ మారుతి ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తుండటం విశేషం.

## రెండు వారాల్లో ప్రభాస్

# ది రాజాసాబ్’ టీజర్

తెలంగాణవీణ, సినిమా :
పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం రాజా సాబ్ . టాలీవుడ్ డైరెక్టర్ భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు సమాచారం. అయితే ఈ మూవీ నుంచి తాజాగా ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరో రెండు వారాల్లో రాజాసాబ్ టీజర్ రాబోతుందని బేబి నిర్మాత ఎస్‌కేఎన్ వెల్లడించారు. ఈ విషయాన్ని ఒక మూవీ ఈవెంట్‌లో ఆయన వెల్లడించారు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.హారర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రిద్ధి కుమార్, సంజయ్ దత్ కీలక పాత్రల్లో మెరవనున్నారు.



# కాంతార 1 విడుదల వాయిదాపై


## క్లారిటీ ఇచ్చిన టీమ్

తెలంగాణవీణ, సినిమా :
కన్నడ నటుడు రిషభ్? శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం ‘కాంతార చాప్టర్ -1. ఈ సినిమా 2022లో రిలీజై బ్లాక్?బస్టర్? హిట్?గా నిలిచిన ‘కాంతార’ సినిమాకు ప్రీక్వెల్?గా వస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం వాయిదా పడుతుందన్న వార్తలు కొన్నిరోజులుగా వైరలవుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్‌లో జరిగిన పలు సంఘటనల వలన వాయిదా వేస్తున్నట్లు సోషల్ మీడియాలో ట్రెండింగ్ కూడా నడిచింది. అయితే తాజాగా ఈ వార్తలపై చిత్రబృందం స్పందించింది. వాయిదా వార్తలను ఫేక్ అని ప్రకటించిన చిత్రయూనిట్ అనుకున్న సమయానికే అక్టోబరు 2న ఈ సినిమాను విడుదల చేస్తామని వెల్లడించింది.చిత్రయూనిట్ మొదట ప్రకటించిన తేదీ ప్రకారమే.. షెడ్యూల్స్ పూర్తి చేస్తున్నామని, తమ ప్రణాళికలకు తగినట్లే షూటింగ్ జరుగుతోందని చిత్రబృందం తెలిపింది. ఈ చిత్రం అక్టోబర్ 2న థియేటర్లలో విడుదలవుతుందని, తమను నమ్మితే వేచి ఉండటం ఎంత విలువైనదో అర్థమవుతుందని పేర్కొంది. సినిమాపై వస్తున్న ఊహాగానాలకు దూరంగా ఉండాలని, అనధికారిక ప్రకటనలను షేర్ చేయవద్దని విజ్ఞప్తి చేస్తూ ‘ఎక్స్’ వేదికగా పోస్ట్ పెట్టింది.ఇక తొలిపార్టును రూ.16 కోట్లలోపే ముగించిన రిషబ్.. ప్రీక్వెల్ కోసం ఏకంగా రూ.120 కోట్ల బడ్జెట్‌ను ప్లాన్ చేస్తున్నాడట. ఒక్క ప్రీ ప్రొడక్షన్ కోసమే రూ.20 కోట్లు ఖర్చు చేసినట్లు తెలుస్తుంది. హొంబాలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజ్నీశ్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని కన్నడతో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లిష్ భాషల్లో విడుదల చేయనున్నారు.



# కండిషన్స్ అప్లై అంటున్న దీపిక..

## మరొక దారి చూసుకోమంటున్న సందీప్ రెడ్డి



తెలంగాణవీణ, సినిమా :
అర్జున్‌రెడ్డి సినిమాతో ఫేమ్ తెచ్చుకున్నా, యానిమల్ మూవీతో తానేంటో ప్యాన్ ఇండియా లెవల్లో ఢంకా భజాయించి చెప్పారు సందీప్ రెడ్డి వంగా. ఆయనతో ఒక్క సినిమా చేస్తే చాలని చాలా మంది ఓపెన్‌గానే ఒపీనియన్ షేర్ చేసుకున్నారు.యానిమల్‌కి విమర్శలు ఎన్ని వచ్చాయో, ప్రశంసలు కూడా అంతకు మించే వచ్చాయి. సందీప్ రెడ్డి వంగా నెక్స్ట్ మూవీ స్పిరిట్. ప్రభాస్ హీరోగా నటిస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా దీపిక పదుకోన్‌ని అనుకున్నారనే వార్తలు వైరల్ అయ్యాయి.కల్కిలో కనిపించిన ఈ కాంబోకి చాలా మంచి పాజిటివ్ వైబ్ స్ప్రెడ్ అయింది. దాంతో, తాననుకున్న యాక్షన్ హీరోయిన్ రోల్‌కి ఆమె పక్కాగా సరిపోతారని అనుకున్నారట సందీప్.కానీ, ఇప్పుడు దీపిక పెడుతున్న కండిషన్లు విని అవాక్కవుతున్నారట మేకర్స్. ఎనిమిది గంటలు మాత్రమే పనిచేస్తా, అందులోనూ ఆరు గంటలే యాక్టివ్‌గా ఉంటా, నేనడిగినంత రెమ్యునరేషన్ ఇచ్చి తీరాల్సిందేనంటూ పెద్ద లిస్టే వినిపించారట దీప్స్.ఇన్ని కండిషన్స్ తో ఆమెను తీసుకుంటే, ప్రాజెక్ట్ అనుకున్నంత స్పీడుగా నడవదని భావిస్తున్నారట సందీప్. పైగా కింగ్ సినిమాతో కాల్షీట్ల క్లాష్ వచ్చే ప్రమాదం కూడా కనిపిస్తోందట. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకుని స్పిరిట్‌కి కొత్త లేడీని అప్రోచ్ కావాలనుకుంటోందట టీమ్.

Published and printed by ulloju Srinivas on behlf of Veena publications printed at telangana Veena plot no.204 Maitri apartments.opp BSNL office ECIL kapra,med responsible for selection of news under the prb act, phone number 040 35668720 rni reg no.teltel/2280 reproduction in whole or in part without written